

మహబూబ్‌నగర్ వార్త

నాగర్‌కర్నూల్ / వనపర్తి / జోగులాంబ గద్వాల / నారాయణపేట


## ఏసీబీకి వలలో
# ఇరిగేషన్ డిఈ

- కాంట్రాక్టర్ నుండి రూ.11000వేలు లంచం తీసుకుంటూ పట్టుబడిన అధికారి
- ఉమ్మడి జిల్లాలో హడలెత్తిస్తున్న అధికారులు

**మానవపాడు ఆగస్టు 7, ప్రభాతవార్త:** ఉమ్మడి మహబూబ్‌గర్ జిల్లాలో అవినీతి అధికారుల బర్థం పడుతున్న ఏసీబీ అధికారులు వివిధ పనులకు లంచాలు అడుగుతూ పట్టుబడుతున్న అధికారులపై ఏసీబీ అధికారులు వాళ్ల గుండెలలో రైలు పట్టాల మాదిరి బెంబేలెత్తిస్తున్నారు. గురువారం రోజు జోగులాంబ గద్వాల జిల్లా అలంపూర్‌లోని ఇరిగేషన్ డిఈ జోగులాంబ వాగులో 4లక్షల రూపాయలు చేసిన పనులకు 12 వేల రూపాయలు డిమాండ్ చేయడంతో కాంట్రాక్టర్ 11 వేలకు ఒప్పందం కుదుర్చుకోవడం జరిగింది. చేసిన పనులలో నష్టం వచ్చిందని కాంట్రాక్టర్ సంబంధిత డిఈ శ్రీకాంత్ నాయుడుకి వేడుకున్న సనేమిర అనడంతో 12000 ఇవ్వాలని – మిగతా4లో..



ఏసీబీకి చిక్కిన ఇరిగేషన్ డి ఈ

## ఒకే బెడ్ మీద
# నలుగురు పేషెంట్లు

- మద్దూర్ ప్రభుత్వ ఆసుపత్రి దుస్థితి
- నరకయాతన అనుభవిస్తున్న పేషెంట్లు
- సరియైన సిబ్బంది కరువు



ఒకే బెడ్‌పై నలుగురు పేషెంట్లు ఉన్న దృశ్యం

**మద్దూర్, ఆగస్టు 7 ప్రభాతవార్త:** నారాయణపేట జిల్లా మద్దూర్ ప్రభుత్వ 30 పడకల ఆసుపత్రిలో ఒకే బెడ్‌పై నలుగురు పేషెంట్లకు గ్లూకోస్ బాటిల్ పెట్టి వైద్యం చేస్తున్న ప్రభుత్వ డాక్టర్లు. గురువారం రోజు ప్రభుత్వ ఆసుపత్రిలో వైరల్ ఫీవర్ రావడం – మిగతా2లో..

## సొంత ఇంటిని తలపించేలా స్కూల్ ఉండాలి



విద్యార్థులతో మాట్లాడుతున్న కలెక్టర్ సిక్తా పట్నాయక్

**నారాయణపేట ప్రతినిధి, ఆగస్టు 7 ప్రభాతవార్త :** ప్రభుత్వ పాఠశాలల్లో చదివే విద్యార్థులకు ఎటువంటి ఇబ్బంది రాకుండా.. అన్ని సౌకర్యాలు కల్పించి సొంత ఇంటిని తలపించేలా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ అన్నారు. గురువారం నారాయణపేటలోని మైనార్టీరెసిడెన్షియల్ స్కూల్‌ను జిల్లా కలెక్టర్ సందర్శించారు. మైనారిటీ గురుకుల పాఠశాలను సందర్శించిన కలెక్టర్ వంటగది, సరుకుల గదిని, విద్యార్థులు నిద్రించే గదులను తనిఖీ చేశారు. రిజిస్టర్లను పరిశీలించారు. ప్రభుత్వం ఇచ్చిన కామన్ డైట్ మెనూ ఖచ్చితంగా అమలు చేయాలని నాణ్యమైన భోజనాన్ని విద్యార్థులకు అందించాలని ఆదేశించారు.సీజనల్ వ్యాధులనేపథ్యంలో జాగ్రత్తలు తీసుకోవాలని –మిగతా4లో..

# మీ ముందు నేనుంటా..

- కానుకుర్తి రైతుల ఆర్తనాదాలు మీకు వినబడవా..
- నా ప్రాణం ఉన్నంతవరకు మీకు అన్యాయం జరగనివ్వను
- బలవంతపు భూసేకరణ నిలిపివేయాలి..
- ఎకరాకు 30లక్షలు చెల్లించాలి
- మాజీ ఎమ్మెల్యే ఎస్.రాజేందర్ రెడ్డి



మాట్లాడుతున్న మాజీ ఎమ్మెల్యే ఎస్ఆర్ రెడ్డి



పాదయాత్ర అడ్డుకుంటున్న పోలీసులు

**నారాయణపేట ప్రతినిధి, దామరగిద్ద, ఆగస్టు 7 ప్రభాతవార్త:** అధికారులను పోలీసులను అడ్డు పెట్టుకొని బలవంతంగా భూమి గుంజుకుంటే నా గొంతులో ప్రాణమున్నంత వరకు మీకు అన్యాయం జరగనివ్వను మీ న్యాయమైన పోరాటం ముందు నేనున్నానని కానుకుర్తి రైతులకు ఎమ్మెల్యే ఎస్. రాజేందర్ రెడ్డి భరోసా కల్పించారు. నారాయణపేట – కొడంగల్ ఎత్తిపోతల పథకంలా భూ నిర్వాసితులకు మద్దతుగా వివిధ మండలాల నుండి దామరగిద్ద మండలం కానుకుర్తి గ్రామంలో గురువారం రోజు పార్టీలకతీతంగా భూ నిర్వాసితుల రిలే నిరాహార దీక్ష నిర్వహించారు. ముఖ్యఅతిథిగా విచ్చేసిన బిఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు , నారాయణపేట మాజీ శాసనసభ్యులు ఎస్ రాజేందర్ రెడ్డి రైతుల ఉద్దేశించి మాట్లాడుతూ నారాయణపేట – కొడంగల్ ఎత్తిపోతల పథకం ఎవరికి ఉపయోగమన్నారు. కనీసం ఆలోచనైనా చేశారా భూత్పూర్ నుండి కొడంగల్ వరకు పైపుల ద్వారా తీసుకుపోతున్న నీళ్ల నుండి కానుకుర్తి రైతుల పొలాలు ఒక ఎకరమైన తడుస్తాయా అని ప్రశ్నించారు. భూములు మా రైతులవి నీళ్లు నీ కంపెనీల కోసం మా రైతులు భూమి పోగొట్టుకోవాలా అన్నారు. అమాయక ప్రజలని భయపెట్టి ఇచ్చి భూములు గుంజుకోవడమేనా మీ ప్రజా పాలన ప్రజా ప్రభుత్వం అంటే ఇదేనా? గత ప్రభుత్వంలో పాలమూరు – రంగారెడ్డి ఎత్తిపోతల పథకం కింద ఏ గ్రామంలో ఎంతమంది పొలాలకు నీరు అందుతుందో క్లుప్తంగా తెలియజేశారు. దామరగిద్ద మండలంలో 13 గ్రామాలకు నీరు అన్నదని కాన్పూర్తిలో ఉన్న 161 సర్వే నెంబర్లు రిజర్వాయర్ ఏర్పాటు చేయాలని గతంలో నిర్ణయించడం జరిగింది. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నారాయణపేట వచ్చినప్పుడు అభివృద్ధికి సహకరించాలి మీకు ఎకరాకు 20 లక్షల రూపాయలు చెల్లిస్తామన్నా మాటకు ఏదైనా విలువ ఉందా అని ఎద్దేవా చేశారు. కానుకుర్తి గ్రామం మునిగితే వాళ్ళు ఎక్కడికి వెళ్లాలి భూమిని నమ్ముకుని బతుకుతున్న వాళ్ళ బ్రతుకుదెరువు ఏంటి ఇక్కడున్న విలువైన భూములకు 14 లక్షల రూపాయలు ఇస్తున్నారు ఆ డబ్బులు మీ కాంగ్రెస్ నాయకుల అకౌంట్లో వేసి భూములకు ఇప్పించండన్నారు. ఈ ప్రాజెక్టుకు ఒక డిపిఆర్, సిడబ్ల్యుసి పర్మిషన్ లేదు, ఎన్విరాన్మెంట్ క్లియరెన్స్ లేదు 4300 కోట్లు వృధాప్రాయమే ఇంగిత జ్ఞానం లేకుండా మొదలుపెట్టారని ఆరోపించారు. స్వచ్ఛందంగా భూమి ఇచ్చే రైతులకు ఎకరం 30 లక్షలు కేటాయించి ఇళ్లు, ఉద్యోగాలు కల్పించాలని డిమాండ్ చేశారు. పాలమూరు – రంగారెడ్డి ఎత్తిపోతల గతి తేకండి ఈ దామరగిద్ద మండలంలోని ప్రతి ఎకరాకు నీళ్లు అందించి సస్యమలం చేసే వరకు నేను నిద్రపోను ఆ తరవాత నేను రాజకీయాలే వదిలేస్తా అవసరం లేదన్నారు. ప్రాజెక్ట్ అడ్డుపెట్టుకొని ధన్వాడ చెరువును దోచుకుంటున్నారు. పేరపళ్ళ సింగారం భూములకు – మిగతా2లో..

## కరెన్సీపై అంబేద్కర్
# బొమ్మ ఉండాల్సిందే

### పోస్ట్ కార్డ్ ఉద్యమానికి యెన్నం మద్దతు



సంతకం చేసి తన మద్దతు తెలుపుతున్న ఎమ్మెల్యే శ్రీనివాస్ రెడ్డి

**మహబూబ్‌నగర్ బ్యూరో, ఆగస్టు 7 ప్రభాతవార్త:** భారత కరెన్సీ నోట్ల పైన రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ ఫోటో ఉండాలని చేస్తున్న పోస్ట్ కార్డ్ ఉద్యమానికి మహబూబ్ నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి మద్దతు తెలిపారు. ఢిల్లీలోని తెలంగాణ భవన్ లో జరిగిన కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై పోస్ట్ కార్డ్ ఉద్యమానికి తన మద్దతు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కులమతాలకు అతీతంగా భారతీయులందరికీ రాజ్యాంగాన్ని అందించి, వారి హక్కులను వారికి అందించి, భారతదేశానికి దశ దిశను నిర్దేశించిన భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ ఫోటోను భారత కరెన్సీ పైన ఉంచాలని ఆయన తెలిపారు. కార్యక్రమంలో జడ్చర్ల ఎమ్మెల్యే అనిరుధ్ రెడ్డి, మైత్రి యాదయ్య, గోనేల శ్రీనివాస్, తుప్పలి ఆంజనేయులు పాల్గొన్నారు.

## సమయపాలన పాటించని వైద్యులపై
# కలెక్టర్ సీరియస్...

- ప్రసవాలు సర్కారు దవాఖానలో నిర్వహించాలి
- రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించాలి
- నాగర్‌కర్నూల్ జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్




ఆసుపత్రిలో రికార్డులను పరిశీలిస్తున్న జిల్లా కలెక్టర్

**వంగూరు, ఆగస్టు 7 ప్రభాతవార్త:** ప్రజలకు ప్రతిక్షణం అందుబాటులో ఉండి వైద్య సేవలు అందించాల్సిన వైద్యులు, వైద్య సిబ్బంది విధి నిర్వహణ పట్ల అలసత్వం వహించి సర్కారు – మిగతా4లో..

# తల్లిపాలే శ్రేయస్కరం..

- తల్లిపాల వారోత్సవాల్లో కలెక్టర్ విజయేంద్ర బోయి
- కలెక్టరేట్‌లో ఘనంగా చేనేత దినోత్సవం



చెక్కును అందజేస్తున్న కలెక్టర్, మార్కెట్ కమిటీ చైర్‌పర్సన్

4

## రెండు గంటలు..
# కుండ పోత



- పాలమూరులో భారీ వర్షం
- పలుచోట్ల రాకపోకలకు అంతరాయం
- జడ్చర్ల జలమయం..



మహబూబ్‌నగర్‌లో..

**మహబూబ్‌గర్ బ్యూరో, ఆగస్టు 7 ప్రభాతవార్త:** ఉమ్మడి మహబూబ్‌గర్ జిల్లాలో గురువారం సాయంత్రం ఒక్కసారిగా కుండపోత వర్షం కురిసింది. దాదాపు రెండు గంటలకు పైగా భారీ వర్షం నమోదు కావడంతో లోతట్టు ప్రాంతాలన్నీ జలమయమయ్యాయి. మహబూబ్నగర్ జిల్లా కేంద్రంలోని న్యూ టౌన్ బస్టాండ్ ప్రాంతంతో పాటు పలు వార్డుల్లో ఇళ్లల్లోకి వర్షపు నీరు చేరింది. పలు గ్రామాల్లోని చెరువులకు వరద నీరు చేరింది. చెరువును తలపించిన నేతాజీ చౌరస్తా.. జడ్చర్లలోని నేతాజీ చౌరస్తా ప్రధాన రహదారిపై భారీ వర్షపు నీరు చేరుకోవడంతో వాహనాల రాకపోకలకు అంతరాయం ఏర్పడింది. చాలావరకు వాహనదారులు పాత బస్టాండ్ రోడ్డు రైల్వే అండర్ పాస్ గుండా ప్రయాణం కొనసాగించారు. పద్మావతి కాలనీతో పాటు పలు కాలనీలో జలమయమయ్యాయి. జడ్చర్ల కోర్టు – మిగతా4లో..



జడ్చర్లలో..

## భారీ వర్షాలపై
# అప్రమత్తంగా ఉండాలి

### - టెలీకాన్ఫరెన్స్‌లో ఎస్పీ జానకీ సమీక్ష



టెలీకాన్ఫరెన్స్‌లో ఎస్పీ జానకీ

**మహబూబ్‌నగర్ బ్యూరో, ఆగస్టు7,ప్రభాతవార్త:** భారీ వర్షాల కారణంగా జిల్లాలో ఏర్పడిన పరిస్థితులపై సమీక్షించేందుకు జిల్లా ఎస్పీ డి.జానకి జిల్లా పోలీసు ఉన్నతాధికారులతో అత్యవసర టెలికాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ, గురువారం శుక్రవారం కూడా వర్షపాతం అధికంగా ఉండే అవకాశం ఉన్నందున ఎవరైనా వాగులు, వంకలు దాటేటప్పుడు అప్రమత్తంగా ఉండాలని ప్రజలకు హెచ్చరికలు జారీ చేయాలన్నారు. పైనుంచి వచ్చే వరద నీటి ప్రవాహం వల్ల వాగులు పొంగే ప్రమాదం ఉన్నందున స్థానిక పోలీస్ స్టేషన్లు ప్రజలకు ముందుగానే సమాచారం ఇచ్చే విధంగా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.పాత ఇండ్లలో నివసించే వారు పునరావాస కేంద్రాలకు తరలించాల్సిన అవసరం ఉన్న ప్రాంతాలను గుర్తించి అవసరమైన చర్యలు తీసుకోవాలని సూచించారు. హైవే అథారిటీతో సమన్వయంతో పని చేసి, ట్రాఫిక్ అంతరాయం కలగకుండా చూడాలని ఆదేశించారు. పెట్రోల్ మొబైల్ వాహనాలు రాత్రంతా అప్రమత్తంగా ఉండాలన్నారు. రాఖీ పౌర్ణమి మరియు వారాంతం నేపథ్యంలో ప్రజలు తమ స్వగ్రామాలకు ప్రయాణించే అవకాశం ఉన్నందున, ట్రాఫిక్ మరింత ఎక్కువగా ఉండే అవకాశం ఉన్నందున ట్రాఫిక్ నియంత్రణ పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించాలన్నారు.

# తల్లిపాలే బిడ్డకు ఆరోగ్యం

- శిశువులకు తల్లిపాల ద్వారానే రోగ నిరోధక శక్తి పెరుగుతుంది
- ఎంసిహెచ్‌లోని పలు వార్డులను తనిఖీ చేసిన కలెక్టర్



తల్లిపాల వారోత్సవాలలో మాట్లాడుతున్న కలెక్టర్

**వనపర్తి, ఆగస్టు 7 ప్రభాతవార్త :** నవజాత శిశువులకు తల్లిపాల ద్వారానే రోగ నిరోధక శక్తి పెరుగుతుందని, కాబట్టి మొదటి ఆరు నెలలు తప్పనిసరిగా తల్లిపాలే ఇవ్వాలని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి అన్నారు. ఆగస్టు 1వ తేదీ నుంచి 7వ తేదీ వరకు తల్లిపాల వారోత్సవాల నేపథ్యంలో గురువారం ఎంసిహెచ్‌లో వైద్య ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో తల్లిపాల ప్రాముఖ్యతపై ప్రత్యేక కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ నవజాత శిశువులకు తల్లిపాల ద్వారానే రోగ నిరోధక శక్తి పెరుగుతుందని, కాబట్టి మొదటి ఆరు నెలలు తప్పనిసరిగా తల్లిపాలే ఇవ్వాలని సూచించారు. బిడ్డలకు తల్లిపాల ద్వారా ఎన్నో ప్రయోజనాలు ఉన్నాయని చెప్పారు. మొదటి ఆరు నెలలు తల్లిపాలు తప్పనిసరి అని, ఆ తర్వాత కూడా ఇతర ఆహారంతో పాటు ఇవ్వవచ్చు అని చెప్పారు. తల్లిపాలతో పిల్లలకి ఎన్నో రకాల పోషకాలు అందుతాయని తెలిపారు. కేవలం బిడ్డకు మాత్రమే కాకుండా తల్లికి కూడా పాలు ఇవ్వడం వల్ల మంచి లాభాలు ఉన్నాయని చెప్పారు. బిడ్డతో ఎమోషనల్ బాండింగ్ పెరగడమే కాకుండా, రొమ్ము క్యాన్సర్ ముప్పును నివారించవచ్చని తెలిపారు. కాబట్టి తల్లులు ఈ విషయంపై దృష్టి పెట్టాలని సూచించారు. డాక్టర్లు సైతం కేవలం చికిత్సకి పరిమితం కాకుండా సమాజంలో ఇటువంటి విషయాలపై ప్రజల్లో అవగాహన కల్పించే చర్యలు కూడా తీసుకోవాలన్నారు. ఈ సందర్భంగా తల్లిపాల ప్రాముఖ్యతను వివరించిన వైద్యులకు కలెక్టర్ అభినందించారు. వ్యాసరచన పోటీల్లో ప్రతిభ కనబరిచిన వైద్య విద్యార్థులకు ప్రశంసా పత్రాలను అందజేశారు. ఈ సందర్భంగా "డబ్బా పాలు వద్దు తల్లిపాలే ముద్దు" అంటూ తల్లిపాల ప్రాముఖ్యత తెలియజేసే విధంగా వైద్య విద్యార్థులు చేపట్టిన నాటక కార్యక్రమం అందరినీ ఆకట్టుకుంది.

**పలు వార్డులను తనిఖీ చేసిన కలెక్టర్**

ఎంసిఎచ్ ఆసుపత్రిలోని పలు వార్డులను తనిఖీ చేసి వైద్యుల అటెండెన్స్ తనిఖీ చేశారు. ఎదుగుదల సరిగా లేని బిడ్డలను మెరుగుపరిచే ఎన్‌ఆర్‌సి విభాగాన్ని తనిఖీ చేసిన కలెక్టర్ అడ్మిషన్స్, ఒపీ రిజిస్టర్‌లను తనిఖీ చేశారు. అంగన్వాడీల నుంచి ఎన్‌ఆర్‌సి కి ఎంతమందిని పంపిస్తున్నారు అని అడిగి తెలుసుకున్నారు. ఎదుగుదల సరిగా లేని బిడ్డలను ఎన్‌ఆర్ సికి అడ్మిట్ చేయడం – మిగతా4లో..

## బడికి ప్రయాణం..
# ప్రాణ సంకటం



ఒక్క ఆటోలో 20 మందికి పైగా విద్యార్థులను ఎక్కించుకున్న ఆటో

గ్రామాలకు బస్సులు లేక., ఉన్నా సమయానికి బస్సులు రాక ., విద్యార్థులు బడికి వెళ్లాలంటే నానాతిప్పలు పడాల్సి వస్తున్నది. ప్రైవేటు వాహనాలను ఆశ్రయించి ప్రాణాల మీదకి తెచ్చుకుంటున్నారు. ఒక్క ఆటోలో 20 మందికి పైగా పిల్లలను ఎక్కించుకొని ప్రాణాపాయం అని తెలిసిన తేలికగా తీసుకుంటున్నారు. బడికి వెళ్లడానికి మరో మార్గం లేక తప్పనిసరి పరిస్థితుల్లో ప్రైవేట్ వాహనాలను ఆశ్రయించి ఇబ్బందులు కొని తెచ్చుకుంటున్నారు. తల్లిదండ్రుల నిర్లక్ష్యం వ్యవస్థ లోపం విద్యార్థులకు శాపంగా మారుతున్నది. జడ్చర్ల లోని నాగసాల వద్ద ఆటోలో పరిమితికి మించి విద్యార్థులను తీసుకెళ్తున్న దృశ్యాన్ని "వార్త" క్లిక్ మనిపించింది.

*జడ్చర్ల, ఆగస్టు 7, ప్రభాతవార్త*

## యూరియా కొరత ఏర్పడకుండా చర్యలు చేపట్టాలి

■ గద్వాల జిల్లా కలెక్టర్ బి.యం.సంతోష్

**గద్వాల టౌన్, ఆగస్టు7, ప్రభాతవార్త:** జిల్లాలోనీ రైతులకు యూరియా కొరత ఏర్పడకుండ నిల్వలపై ఎప్పటికప్పుడు తనిఖీలు నిర్వహించాలని జిల్లా కలెక్టర్ బి.యం.సంతోష్ అధికారులను ఆదేశించారు. గురువారం ఐడిఓసీ కాన్ఫరెన్స్ హాలులో వ్యవసాయ శాఖ అధికారులతో ఎరువుల నిల్వలు, అవసరాలపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, జిల్లాలో యూరియా, డీఏపీ, పొటాష్,కంప్లెక్స్ వంటి అవసరమైన ఎరువులు రైతులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా సమయానికి ఎరువులు అందుబాటులో ఉండేలా అధికారులు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.రైతులు తమ అవసరాలకు మించకుండ యూరియా కొనుగోలు చేసే విధంగా చూడాలని,కేవలం పంటలకు మాత్రమే ఉపయోగించాలని సూచించారు.మండల వ్యవసాయ శాఖ అధికారులు ఎరువులదుకాణాలను తప్పనిసరిగా సందర్శించి, యూరియా స్టాక్ ను పర్యవేక్షించాలని ఆదేశించారు. సహాయ వ్యవసాయ అధికారులు ఎరువుల నిల్వల లభ్యతను ఎప్పటికప్పుడు నివేదిక సమర్పించాలని ఆదేశించారు. ఈ సమావేశంలో జిల్లా వ్యవసాయ శాఖ అధికారి సక్రియ నాయక్,ఏడీఏ సంగీతలక్ష్మి, జిల్లా కోఆపరేటివ్ అధికారి శ్రీనివాసులు, మండల వ్యవసాధికారులు తదితరులు పాల్గొన్నారు.

## బిడ్డకు తల్లిపాలే శ్రేయస్కరం : ఐసీడీఎస్ సూపర్‌వైజర్

**భూత్పూర్,ఆగస్టు 7,ప్రభాతవార్త:** పుట్టిన బిడ్డకు తల్లిపాలే శ్రేయస్కరమని,ప్రతీ తల్లి తన బిడ్డకు తన రొమ్ముపాలే పట్టించాలని,తల్లిపాలలో రోగనిరోధక శక్తి కల్గిఉంటుందని ఐసీడీఎస్ సూపర్‌వైజర్ మహేశ్వరి స్పష్టం చేశారు.తల్లి పాల వారోత్సవాల ముగింపు సమావేశం గురువారం భూత్పూర్ పట్టణంలోని అంగన్‌వాడీ-2కేంద్రంలో నిర్వహించారు.ఈ సమావేశానికి బాలింతలు,చంటిపిల్లల తల్లులతో పాటుఅంగన్‌వాడీ వర్కర్లు,హెల్పర్లు,ఆశవర్కర్లు హాజరయ్యారు.ఈ సందర్భంగా మహేశ్వరి మాట్లాడుతూ ప్రతీ తల్లి బిడ్డకు పాలివ్వడం నామూషిగా భావించకుండా తన కన్నబిడ్డకు తన పాలివ్వాలని సూచించారు.ఇందుకోసం ప్రతీ అంగన్‌వాడీ కార్యకర్త గర్భిణీ ఉన్నప్పటి నుంచి కాబోయే తల్లులకు మోటీవేట్ చేయాల్సిన అవసరముందని పేర్కొన్నారు. తల్లి పాలు శిశువుకు అత్యుత్తమ ఆహారమని,ఇందులో అన్ని పోషకాలు ఇమిడి ఉన్నాయన్నారు.ఈ కార్యక్రమంలో పీహెచ్‌సీఎంఓ డాక్టర్ మొహ్మద్‌అబ్దుల్ రబ్,మున్సిపల్ కమిషనర్ నూరుల్ నజీబ్,సూపరింటెండెంట్ నర్సింహులు,పీహెచ్‌సీ సూపర్‌వైజర్ సుధాకర్,ఎఎన్ఎంలలిత,అంగన్‌వాడీ వర్కర్లు వరలక్ష్మి,గౌసియా,వసంత,బాలీశ్వరీ తదితరులు పాల్గొన్నారు.

## నేడు తాలూకా స్థాయి బిఆర్ఎస్ సమావేశం

**ఉప్పునుంతల, ఆగష్టు 7 ప్రభాతవార్త :** నేడు శుక్రవారం అచ్చంపేట పట్టణంలోని తాలూకా స్థాయి బిఆర్ఎస్ సమావేశం నిర్వహిస్తున్నందున నియోజకవర్గంలోని అన్ని మండలాల బిఆర్ఎస్ పార్టీ నాయకులు,కార్యకర్తలు, అభిమానులు అధిక సంఖ్యలో రావాలని డిసిసిబి డైరెక్టర్, ఉప్పునుంతల సింగిల్ విండో చైర్మన్ సత్తు భూపాల్‌రావు పిలుపునిచ్చారు. అచ్చంపేట పట్టణంలోని లింగాల రోడ్‌లో ఉన్న బికె ఫంక్షన్ హాల్‌లో జరుగు తాలూకా స్థాయి సమావేశానికి, మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్‌రెడ్డి, నాగర్‌కర్నూల్ మాజీఎమ్మెల్యే మర్రిజనార్ధన్‌రెడ్డి ముఖ్యఅతిథిగా హాజరవుతున్నందున నియోజకవర్గంతో పాటు ఉప్పునుంతల మండలంలోని అన్ని గ్రామాల అధ్యక్ష, కార్యదర్శులు, పార్టీ శ్రేణులు అధిక సంఖ్యలో పాల్గొని సమావేశం విజయవంతం చేయాలని ఆయన కోరారు.

## రైతులకు చెక్కులు అందజేసిన ఆర్డీవో

**నారాయణపేట టౌన్, ఆగస్టు 7 ప్రభాతవార్త:** నారాయణ పేట కొడంగల్ ఎత్తిపోతల పథకంలో బాగంగా భూములు కోల్పోతున్న నారాయణపేట మండలం సింగారం, పెరపళ్ల గ్రామస్థులకు గురువారం ఆర్డిఓ చేతుల మీదుగా ఇవాళ తమ చెక్కులు అందజేశారు. సింగారం గ్రామానికి చెందిన 11 మంది రైతులకు 19 లక్షల 73 వేల 600 రూపాయలు విలువ చేసే చెక్కులను పెరపళ్ల గ్రామానికి చెందిన 18 మంది రైతులకు 63 లక్షల 63 వేల 610 రూపాయలు విలువ చేసే చెక్కుల పంపిణీ చేయడం జరిగింది. ఈ సందర్భంగా రైతులు మాట్లాడుతూ ఎన్నో ఏండ్ల ఈ ప్రాంత రైతుల కల ఈ ప్రాజెక్ట్ కింద మా భూములు కోల్పోయినా కూడా వేల మంది రైతులకు లబ్ధి చేకూరుతుంది కాబట్టి స్వచ్ఛందంగా ముందుకు వచ్చి మా భూములు ప్రభుత్వానికి అప్పజెప్పడం జరిగిందన్నారు. ఇంత త్వరగా చెక్కులు ఇప్పించినందుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి, ఎమ్మెల్యే డా.చిట్టెం పర్ణికరెడ్డికి నియోజకవర్గ ఇంచార్జి కుంభం శివ కుమార్ రెడ్డి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. చెక్కుల పంపిణీ కార్యక్రమంలో నారాయణ పేట తహశీల్దార్, ఎమ్మెల్యే వ్యక్తిగత సహాయకులు చిట్టెం మాధవ రెడ్డి,సతీష్ గౌడ్, నాయకులు శంకర్, వెంకటప్ప, జైపాల్ రెడ్డి, కాలప్ప, శ్రీనివాస్‌రెడ్డి, మోహన్‌లాల్, రైతులు తదితరులు పాల్గొన్నారు.

## నూతన విద్యార్థులకు ఘన స్వాగతం

**పెబ్బేరు, ఆగస్టు7 ప్రభాతవార్త :** తెలంగాణ మోడల్ కళాశాల పెబ్బేరులో గురువారం రోజు (ఫ్రెషర్స్ డే) వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా వనపర్తి జిల్లా ఇంటర్మీడియట్ విద్యాధికారి ఎర్రఅంజయ్య విచ్చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఇంటర్మీడియట్ విద్యార్థులు బాగా కష్టపడి చదివి మంచి ఉత్తీర్ణతను సాధించాలని గత సంవత్సరం కంటే మెరుగైన ఫలితాలు తీసుకొచ్చి మోడల్ కళాశాలకు మంచి పేరు తేవాలని ఆకాంక్షించారు. ఆత్మీయ అతిథిగా విచ్చేసిన జిసిడిఓ శుభలక్ష్మి మాట్లాడుతూ కళాశాల అమ్మాయిలు క్రమశిక్షణను పాటిస్తూ చదువుకోవాలని నైతిక విలువలను పాటించాలని తల్లిదండ్రుల ఆశయాలను నెరవేర్చాలని అన్నారు. ఈ కార్యక్రమానికి సభాధ్యక్షత వహించిన కళాశాల ప్రిన్సిపాల్ డా.తూర్పింటి నరేష్ కుమార్ మాట్లాడుతూ ఇంటర్ చదువు విద్యార్థి జీవితంలో కీలకమైనది. భావిభవిష్యత్తుకు బీజం ఇక్కడే పడుతుంది కాబట్టి స్వీయ క్రమశిక్షణతో కఠోర శ్రమ చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ చిన్న గోపాల్, అధ్యాపక బృందం పాల్గొన్నారు.

## గ్రామాలు అభివృద్ధి చెందాలంటే స్థానిక ఎన్నికల్లో బీజేపీ గెలవాలి

■ ఉమ్మడి మండల బిజెపి అధ్యక్షుడు నల్లే నర్సప్ప

**కృష్ణ, ఆగస్టు7 ప్రభాతవార్త:** క్రిష్ణ మండలంలో బీజేపీ మహా జన సంపర్క్ అభియాన్‌లో భాగంగా బీజేపీ శాఖ ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇంటింటి ప్రచార కార్యక్రమం మండల శాఖ ఆధ్వర్యంలో ముమ్మరంగా కొనసాగుతోంది. ఉమ్మడి మండల అధ్యక్షులు నల్లే నర్సప్ప చేగుంటలో నిర్వహించిన కార్యక్రమంలో మాట్లాడుతూ కేంద్రంలో బీజేపీ అధికారంలోకి వచ్చినప్పటి నుండి పాలనలో ప్రతి ఇంటికి మరుగుదొడ్డి, ఉజ్వల, సిలిండర్, గరీబ్ కళ్యాణ్ అన్న యోజన కింద ప్రతి వ్యక్తికీ 6 కేజీల ఉచిత బియ్యం, పుట్టిన ఆడబిడ్డ భారం కాకూడదని భేటీ బచావో భేటీ పడవో, అంగన్వాడీ లో చిన్నారులకు, కిషోర్ బాలికలకు గర్భినులకు పౌష్టిక ఆహారం అందించడం, రైతుల కు వ్యవసాయానికి సబ్సిడీ ఎరువులు, కిసాన్ సమ్మాన్ ద్వారా రైతుల ఖాతాలకు డబ్బులు జమ చేయడం, ఉపాధి హామీ పథకం ద్వారా రోజు కూలి కింద ఉపాధి కల్పించడం గ్రామాల్లో జరుగుతున్న అభివృద్ధికి గ్రామ పంచాయతీలకు నేరుగా నిధులు ఇచ్చి రైతు వేదికలు, స్మశాన వాటికలు సీసీ రోడ్లు ఇలా అనేక సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలు ప్రధాని నరేంద్ర మోదీ నేతృత్వంలో కల్పిస్తున్నారన్నారు. గ్రామాలు అభివృద్ధి చెందాలంటే బీజేపీతోనే సాధ్యమవుతుందన్నారు. స్థానిక సంస్థ ఎన్నికల్లో చేగుంట అభివృద్ధికి బీజేపీ బలపరిచిన సర్పంచ్, ఎంపీటీసీ అభ్యర్థులను గెలిపించగలరని ఆయన కోరారు.

## రాఖీ పండుగ సందర్భంగా అన్ని రూట్లలో స్పెషల్ బస్సులు

**గద్వాల, ఆగస్టు 7, ప్రభాతవార్త:** ఈ నెల ఎనిమిదో తారీకు వరలక్ష్మీ వ్రతం 9వ తారీకు రాఖీ పండుగ సందర్భంగా గద్వాల్ డిపో నుండి స్పెషల్ బస్సులను అన్ని రూట్లలో ప్రజా సౌకర్యం కొరకు ఏర్పాటు చేయడమైనదనీ గద్వాల ఆర్‌టిసి డిపో మేనేజర్ సునీత తెలిపారు. ఏడవ తారీఖు నుండి ఎనిమిదో తారీకు వరకు హైదరాబాద్ కర్నూల్ రూట్‌లో ఆరు బస్సులు, హైదరాబాద్ గద్వాల్ రూట్‌లో నాలుగు బస్సులు,9 తారీకు నుండి 11 వ తారీకు వరకు గద్వాల్ హైదరాబాద్ రూట్‌లో ఆరు బస్సులు, కర్నూలు హైదరాబాద్ రూట్‌లో ఆరుబస్సులు అదనంగా నడపబడుచున్నవనీ వారుతెలిపారు. ప్రయాణికులందరూ ఈ అవకాశాన్ని సద్వినియోగపరచుకొని వరలక్ష్మీ వ్రతం,రాఖీ పౌర్ణమి వేడుకలను ఘనంగా జరుపుకోవడానికి సురక్షిత ప్రయాణ సౌకర్యాన్ని వినియోగించుకోవాలని కోరారు.

## వీపనగండ్ల మండలానికి 375 ఇందిరమ్మ ఇండ్లు మంజూరు

**వీపనగండ్ల,ఆగస్టు7, ప్రభాతవార్త;** మండలంలోని వివిధ గ్రామాలకు 375 ఇందిరమ్మ ఇండ్లు మంజూరు అయినట్లు ఎంపీడీవో శ్రీనివాసరావు తెలిపారు. వీపనగండ్ల మండల కేంద్రంలో గురువారం నాడు ఇందిరమ్మ ఇండ్లు మంజూరు ప్రెసిడెంట్ కాపీలను లబ్ధిదారులకు ఆయన అందజేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వివిధ గ్రామాలలో ఇందిరమ్మ ఇండ్లు లబ్ధిదారులకు అందజేయడం జరిగిందని ఆయన తెలిపారు. అందులో భాగంగా మండలంలోని సంపత్‌రావు పల్లి గ్రామంలో 30 ఇండ్లకు ముగ్గు వేయడం జరిగిందని లబ్ధిదారులు కూడా బునియాధులు తీసుకొని సిద్ధం చేసుకుంటున్నారని ఆయన తెలిపారు. ఇంకా గోవర్ధనగిరి లాంటి గ్రామాలలో కూడా లబ్ధిదారులు ఇండ్లు కట్టుకోవడానికి సిద్ధమవుతున్నట్లు ఆయన తెలిపారు. అయితే కొల్లాపూర్ నియోజక వర్గానికి 3500 ఇండ్లు మంజూరు కాక వీపనగండ్ల మండలంలోని వివిధ గ్రామాలకు 375 మంజూరి అయినా ఇందిరమ్మ ఇళ్ల జాబితా ఈ విధంగా ఉన్నది. బొల్లారం 33. గోవర్ధనగిరి 23.గోపాల్ దిన్నె20.కొర్లకుంట 5.నాగర్ల బండతండా 5.పుల్గర్‌జర్ల 22.రంగవరం 5. తూముకుంట 37.వల్లభాపురం 14.వల్లభాపురం తండా 8.వీపనగండ్ల 50.సంపత్రావుపల్లి 73 .సంగినేనిపల్లి 34.కల్వరాల 46.మొత్తము 375.మంజూరి అయినట్లు ఆయన తెలిపారు అయితే లబ్ధిదారులు త్వరితగతినఇండ్లను పూర్తి చేయడానికి ప్రయత్నంచేయాలని వివిధ దఫాలు గా ప్రభుత్వం ఒక్క ఇంటికి ఐదులక్షల రూపాయలు ఇందిరమ్మ ఇండ్లకు మంజూరు చేస్తున్నట్లు ప్రకటించడం జరిగిందని దశలవారీగా లబ్ధిదారులకు అవి బిల్లులు కావడం జరుగుతుందని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో హౌసింగ్ ఏఈ రాజు, గ్రామపంచాయతీ కార్యదర్శి రమేష్ రెడ్డి, ఇందిరమ్మ గ్రామ కమిటీ సభ్యులు ఎస్. రవీందర్ రెడ్డి, కావలి మహేష్ నాయుడు, ఎత్తం వెంకటేష్, పెద్ద రాముడు, తోపాటు కాంగ్రెస్ పార్టీ నాయకులు, రైతు మండల సమన్వయ సమితి మాజీ అధ్యక్షులు ఎత్తం కృష్ణయ్య,మాజీ సర్పంచ్ గంగిరెడ్డి,గ్రామపార్టీ అధ్యక్షులు నక్కవిష్ణు, బసవరాజు గౌడు, సగనమోని వెంకటేష్, అలియాస్, వైయస్ మునికొండ, సంగం వెంకటస్వామి, లబ్ధిదారులు పాల్గొన్నారు.

# కొండారెడ్డిపల్లిలో కలెక్టర్ ప్రత్యేక గ్రామసభ

■ సంక్షేమ పథకాల అమలుపై ప్రత్యేక దృష్టి
■ అర్హులకు రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇండ్లు
■ గ్రామ అభివృద్ధికి ప్రత్యేక దృష్టి
■ నాగర్‌కర్నూల్ జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్


గ్రామ సభలో మాట్లాడుతున్న జిల్లా కలెక్టర్

**వంగూరు, ఆగస్టు 7 ప్రభాతవార్త:** రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశ పెట్టిన సంక్షేమ పథకాల అమలుపై అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలని జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ పేర్కొన్నారు. గురువారం వంగూరు మండలం కొండారెడ్డిపల్లి గ్రామ గ్రామపంచాయతీ కార్యాలయంలో అధికారులు, గ్రామ ప్రజలతో మమేకమై గ్రామ అభివృద్ధి, ప్రభుత్వ సంక్షేమ పథకాలపైన ప్రత్యేక గ్రామ సభ నిర్వహించి, అభివృద్ధి పనులు, ప్రభుత్వ సంక్షేమ పథకాలపై సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్, అదనపు కలెక్టర్, కొండారెడ్డిపల్లి ప్రత్యేక అధికారి దేవ సహాయంలు ముఖ్య అతిథిగా హాజరయ్యారు. కొండారెడ్డిపల్లిలో చేపట్టిన అభివృద్ధి పనులను కలెక్టర్ క్షేత్రస్థాయిలో పరిశీలించారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో కలెక్టర్ మాట్లాడుతూ అభివృద్ధి పనుల్లో నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు. ముఖ్యంగా రోడ్ల విస్తరణ, అండర్ గ్రౌండ్ డ్రైనేజీ, సెంట్రల్ లైటింగ్, మిషన్ భగీరథ పైప్‌లైన్ పనులను త్వరగా పూర్తి చేయాలని ఆదేశించారు. గ్రామంలో అర్హులైన ప్రతి ఒక్కరికి కొత్త రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇండ్లు వంటి కీలకమైన సంక్షేమ పథకాలను ప్రజలకు అందించేందుకు జిల్లా యంత్రాంగం ప్రత్యేకంగా కృషి చేయడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ తెలిపారు. కలెక్టర్ గ్రామంలో జరుగుతున్న అభివృద్ధి కార్యక్రమాల పురోగతిని తెలుసుకున్నారు. గ్రామ ప్రజలు తమ సమస్యలను నేరుగా కలెక్టర్ దృష్టికి తీసుకు వచ్చారు. వాటిని సమర్థవంతంగా పరిష్కరించేందుకు సంబంధిత శాఖల అధికారులకు వెంటనే ఆదేశాలు జారీ చేశారు. ఈ కార్యక్రమంలో డిఆర్డిఏ చిన్న ఓబులేసు, కల్వకుర్తి ఆర్డీఓ జనార్ధన్‌రెడ్డి, డిపిఓ శ్రీరాములు, పంచాయతీరాజ్ ఈఈ విజయ్, మిషన్ భగీరథ ఈఈ సుధాకర్ సింగ్, జిల్లా స్థాయి అధికారులు, గ్రామ ప్రజలు, ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

## నిబంధనలను పాటిస్తేనే మిల్లులకు అనుమతులు

◆ అదనపు కలెక్టర్ రెవెన్యూ ఎన్. కీమ్యా నాయక్


నూతనంగా నిర్మిస్తున్న బాయిల్డ్ రైస్ మిల్లును పరిశీలిస్తున్న అదనపు కలెక్టర్

**వనపర్తి, ఆగస్టు 7 ప్రభాతవార్త :** చట్ట ప్రకారం అన్ని నిబంధనలు ఖచ్చితంగా పాటిస్తేనే మిల్లులకు అనుమతి మంజూరు చేయడం జరుగుతుందని అదనపు కలెక్టర్ రెవెన్యూ ఎన్. కీమ్యా నాయక్ అన్నారు.గురువారం అదనపు కలెక్టర్ పెద్దమందడి మండలములో పర్యటిస్తూ మోజర్ల గ్రామంలో నూతనంగా నిర్మిస్తున్న బాయిల్డ్ రాయిస్ మిల్లును పరిశీలించారు. మిల్లు స్థాపనకు అనుమతి మంజూరు చేసేప్రక్రియలో భాగంగా,ఆయన మిల్లు యజమానులతో మాట్లాడి, అన్ని భద్రతా ప్రమాణాలు, ప్రభుత్వ నిబంధనలు పాటించాలని ఆదేశించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, వ్యవసాయ ఉత్పత్తులకు రైతులకు సరైన ధర లభించడంలో ఇటువంటి మిల్లులు కీలక పాత్ర పోషిస్తాయని చెప్పారు. అయితే పర్యావరణ పరిరక్షణకు సైతం ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు.అనంతరం పెద్దమందడి తహసీల్దార్ కార్యాలయాన్ని సందర్శించారు. మండలంలో జరుగుతున్న అభివృద్ధి కార్యక్రమాలను, భూభారతి రెవెన్యూ సదస్సుల పురోగతిని సమీక్షించారు. భూభారతి రెవెన్యూ సదస్సుల పురోగతిపై అధికారులతో చర్చించారు. పెండింగ్‌లో ఉన్న దరఖాస్తులను త్వరగా పరిష్కరించాలని, అర్హులైన లబ్ధిదారులకు ప్రభుత్వ పథకాలు సకాలంలో అందేలా చూడాలని ఆదేశించారు. ప్రజల సమస్యలను త్వరగా పరిష్కరించడం ద్వారా ప్రభుత్వ సేవలను మరింత మెరుగుపరచవచ్చని ఆయన అన్నారు. రికార్డు రూమ్ పరిశీలన సూచనల అనంతరం అదనపు కలెక్టర్ రికార్డు రూమ్‌ను సందర్శించి, అక్కడ ఉన్న రికార్డుల నిర్వహణను పరిశీలించారు. అన్ని రికార్డులను సక్రమంగా, భద్రంగా నిర్వహించాలని, రికార్డుల నిర్వహణలో ఏ మాత్రం నిర్లక్ష్యం వహించినా కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.పౌర సేవలకు ప్రాధాన్యతఇవ్వాలని, ప్రజలతో మర్యాదపూర్వకంగా వ్యవహరించాలని,వారి సమస్యలను శ్రద్ధగా ఆలకించి, పరిష్కరించాలని అధికారులకు సూచించారు. ఆయన వెంట డీసీఎస్ఓ కాశీ విశ్వనాథ్, తహసిల్దార్ సరస్వతి ఉన్నారు.

## హాస్టల్ సంఘటనపై ఆరా తీసిన జిల్లా అధికారులు


విద్యార్థులతో మాట్లాడుతున్న జిల్లా అధికారులు

**ఊట్కూర్, ఆగస్టు7 ప్రభాతవార్త:** ఉట్కూరు మండల కేంద్రంలోని బాలుర హాస్టల్లో విద్యార్థుల పట్ల దురుసుగా ప్రవర్తించి, సరైన వసతులు కల్పించకుండా, అవినీతి ఆరోపణలు ఎదుర్కొంటున్న హాస్టల్ వార్డెన్ జగదీశ్వర్‌రెడ్డి,జరిగిన సంఘటనపై వివరణ కోరిన జిల్లా అధికారి ఉమాపతి, మరియు ఇతర అధికారులు. హాస్టల్లో సందర్శించడమే కాకుండా సమస్యల పట్ల విద్యార్థుల నుండి నేరుగా సమాచారం తీసుకోవడంతో పాటు వార్డెన్‌ను మందలించి, జరిగిన తప్పిదాల పట్ల విచారం వ్యక్తం చేస్తూ. మరొక్కసారి పునరావృతం కాకుండా తగు కటిన చర్యలు తీసుకుంటామని తెలియజేశారు. అదేవిధంగా స్థానిక ఏబీవీపీ నాయకులను పిలిపించి, జరిగిన విషయాలను ఆరా తీసి ఇంకొకసారి జరగ కుండా తగు చర్యలు తీసుకుంటామని ఇదే వార్డెన్ కు చివరి అవకాశం అని విద్యార్థుల ముందు హామీ ఇవ్వడం జరిగింది. ఇట్టి కార్యక్రమంలో విద్యార్థి సంఘం నాయకులు రాహుల్, బాలాంజనేయులు,శివ మాట్లాడుతూ, విద్యార్థులకు అన్యాయం జరిగితే ఊరుకునేది లేదని, ఇది మళ్ళీ పునరావృతం అయితే, కలెక్టర్ దృష్టికి తీసుకెళ్తామని, జిల్లా అధికారులను డిమాండ్ చేయడం జరిగింది. వెంటనే నైట్ వాచ్మెన్ రాము ని తిరిగి కేటాయించాలని, మంచి ట్యూటర్స్ ను నియమించాలని, కళాశాల విద్యార్థులకు కూడా హాస్టల్ వసతిని కల్పించాలని విజ్ఞప్తి చేశారు. ఏబీవీపి నాయకులు అరవింద్,కార్తీక్, శ్రీకాంత్, పాల్గొన్నారు.

## జీవితంలో స్థిరపడాలి

◆ అదనపు కలెక్టర్ ఏనుగు నరసింహారెడ్డి


హాస్టల్లో వసతులు పరిశీలిస్తున్న అదనపు కలెక్టర్

**మహబూబ్‌నగర్ బ్యూరో, ఆగస్టు7 ప్రభాతవార్త:** జిల్లా కేంద్రంలోని ఎంవిఎస్ డిగ్రీ కాలేజీ దగ్గర గల ఎస్సీ కళాశాల బాలుర హాస్టల్‌ను రెవెన్యూ అదనపు కలెక్టర్ డా. ఏనుగు నరసింహ రెడ్డి గురువారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. హాస్టల్‌లో వంట గది, డైనింగ్ హాల్, విద్యార్థుల గదులు, బాత్రూమ్‌లను పరిశీలించారు. మెనూ ప్రకారం అందించే భోజన వివరాలను విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. భోజన నాణ్యతను పరిశీలించారు. తర్వాత అదనపు కలెక్టర్ హాస్టల్‌లోని లైబ్రరీని సందర్శించి, అందులోని పుస్తకాలను పరిశీలించారు.అందుబాటులో ఉన్న పోటీ పరీక్షల పుస్తకాలను విద్యార్థులు వినియోగించుకోవాలని, చదువుపై దృష్టి పెట్టి బాగా చదువుకొని జీవితంలో స్థిరపడి, సమాజంలో మంచి పేరు తెచ్చుకోవాలన్నారు.తమ సబ్జెక్టులో పట్టు సాధించి జీవితంలో స్థిరపడాలని ఆకాంక్షించారు. సుమారు నాలుగు వందలకు పైగాఉన్నటువంటి విద్యార్థులకు తగిన సౌకర్యాలు కల్పించేందుకు కృషి చేస్తామని చెప్పారు. వంట చేసే సిబ్బందికి జాగ్రత్తలు సూచించారు. ఈ కార్యక్రమంలో వసతి గృహ సంక్షేమ అధికారి డా.కృష్ణ మోహన్, సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు బ్యాగులు, నోటు పుస్తకాల పంపిణీ

**నవాబుపేట, ఆగస్టు 7 ప్రభాతవార్త:** మండల పరిధిలోని కాకర్ల పహాడ్ పాఠశాలలో గురువారం విద్యార్థులకు ఆశాజ్యోతి సంస్థ ద్వారా ఆనంద్ కుమార్ బ్యాగులు నోటు పుస్తకాలు కారుకొండ కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు దశరథ్ నాయక్ సమక్షంలో పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ఆశాజ్యోతి ఫౌండేషన్ సభ్యులు మాట్లాడుతూ విద్యార్థులు చక్కగా చదివి రాణించాలని కోరారు. విద్యార్థులకు సౌకర్యాలు కల్పించటం లో ఆనంద్ కుమార్ కాకర్ల పహాడ్ గ్రామ పెద్దలు కాంగ్రెస్ జిల్లా మైనారిటీ ప్రధానకార్యదర్శి మొయినొద్దీన్,కట్టవీరాంజనేయులు పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీనివాస్, ఉపాధ్యాయ సిబ్బంది విజయ్ కుమార్ గౌడ్, రవీందర్ అభినందించారు.లోకిరేవు ఉపాధ్యాయినిడా. ఎన్.జ్యోతి మాట్లాడుతూ విద్యార్థులకు భవిష్యత్తులో టై,బెల్ట్‌లు కూడా సమకూరిస్తే మంచిదన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు, విద్యార్థులు పాల్గొన్నారు.




## ఈవీఎం గోదాములకు కట్టుదిట్టమైన భద్రత

◆ వనపర్తి జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి


ఈవీఎంల గోదామును పరిశీలిస్తున్న జిల్లా కలెక్టర్

**వనపర్తి, ఆగస్టు7 ప్రభాతవార్త :** జిల్లా కేంద్రంలోని ఈవీఎంలు భద్రపరిచిన గోదాము కట్టుదిట్టమైన భద్రత నడుమ ఉందని జిల్లా కలెక్టర్ ఆదర్శ్‌సురభి తెలిపారు. గురువారం ఆర్డీవో కార్యాలయం వెనక ఉన్న ఈవీఎం, వీవీప్యాట్ గోదామును నెలవారీ తనిఖీల్లో భాగంగా జిల్లా కలెక్టర్ ధనపు కలెక్టర్ రెవెన్యూ కీమ్యానాయక్, ఆర్డీవో సుబ్రహ్మణ్యంతో కలిసి పరిశీలించారు. ఈసీఐ మార్గదర్శకాలకు అనుగుణంగా గోదాం వద్ద భద్రతా ఏర్పాట్లను తనిఖీ చేశారు. సీసీ కెమెరాల భద్రతా వ్యవస్థను పరిశీలించారు.కలెక్టర్ మాట్లాడుతూ ఈసీఐ మార్గదర్శకాలకు అనుగుణంగా ఎప్పటికప్పుడు ఈవీఎం, వీవీ ప్యాట్ గోదామును తనిఖీ చేసి సమగ్ర నివేదికను సమర్పిస్తున్నట్లు తెలిపారు.ఈ క్రమంలో గురువారం నెలవారి తనిఖీలు చేసినట్లు వివిధ రాజకీయ వివరించారు. తహసిల్దార్ రమేష్ రెడ్డి, ఇతర అధికారులు తదితరులు కలెక్టర్ వెంట ఉన్నారు.

## స్థానిక సంస్థల ఎన్నికలపై భవిష్యత్ కార్యాచరణ

**గద్వాల టౌన్, ఆగస్టు 7, ప్రభాతవార్త:** రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలపై నడిగడ్డ హక్కుల పోరాట సమితి నాయకులు బౌష్యత్తు కార్యాచరణ సమావేశం నిర్వహించారు. గురువారం ధరూర్ మండలం ముఖ్య నాయకులతో నిర్వహించిన సమావేశంలో ఎన్‌హెచ్‌పిఎస్ జిల్లా చైర్మన్ గొంగళ్ళ రంజిత్ కుమార్ మాట్లాడుతూ రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో పోటీలో నిలవడానికి నడిగడ్డ హక్కుల పోరాట సమితి నాయకులు సన్నద్ధం కావాలని దిశా నిర్దేశం చేశారు. ఈ కార్యక్రమంలో నడిగడ్డ హక్కుల పోరాట సమితి జిల్లా కన్వీనర్ బుచ్చిబాబు,జిల్లా నాయకులు రంగస్వామి, ధరూర్ మండల అధ్యక్షుడు నెట్టెంపాడు గోవిందు, మండలాల ఉపాధ్యక్షులు మునెప్ప,ఆంజనేయులు, నాయకులు మల్దకల్, జగదీష్,వీరేష్, రాము,శివన్న,స్వామి,ఊరబావి రాములు,గోవిందు, జమ్మన్న, రామకృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

## చిన్నారులను దీవించిన బీజేపీ నేతలు

**భూత్పూర్,ఆగస్టు 7,ప్రభాతవార్త :** భూత్పూర్ మున్సిపాలిటీ పరిధిలోని ఏడోవార్డు అమిస్తాపూర్‌కు చెందిన అంజనేయులు దంపతుల చిన్నారుల శారీ,పుట్టుపంచె కార్యక్రమానికి బీజేపీ నేతలు కెంద్యాల శ్రీనివాస్(ఐదిండ్ల శ్రీను),ఎండి ఫారూక్ హాజరై చిన్నారులను ఆశీర్వదించి దీవించారు.ఈ కార్యక్రమంలో మనోహర్‌గౌడ్ ఇతర నాయకులు పాల్గొన్నారు.

## పాఠశాలలో రక్షాబంధన్


రక్షాబంధన్ కార్యక్రమంలో పాల్గొన్న విద్యార్థులు

**జడ్చర్ల ఆగస్టు 7 ప్రభాతవార్త :** రక్షాబంధన్ విద్యార్థులలో ఐక్యత,సానుభూతిని పెంపొందిస్తుంది ప్రధానోపాధ్యా యురాలు వనజ అన్నారు. మండల కేంద్రంలోని జడ్చర్ల తె/మీ ప్రాథమిక పాఠశాలలో గురువారం విద్యార్థిని విద్యార్థులకు రక్షాబంధన్ కార్యక్రమాన్ని నిర్వహించారు.కార్యక్రమంలో ఉపాధ్యాయులు పద్మలీల, సువర్ణ, విద్యార్థులు పాల్గొన్నారు.

◆జడ్చర్ల మండలం పెద్దపల్లి గ్రామ పరిధిలోని ప్రాథమిక పాఠశాలలో గురువారం విద్యార్థులతో రక్షాబంధన్ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల హెచ్ఎం అనురాధ, ఉపాధ్యాయురాలు సత్యావినీల, పాఠశాల విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.



**బిజినేపల్లి, ఆగస్టు7 ప్రభాతవార్త:** కారుకొండ ప్రాథమికోన్నత గురువారం విద్యార్థిని విద్యార్థులకు రక్షాబంధన్ కార్యక్రమాన్ని నిర్వహించారు. హెచ్ఎం రామకృష్ణ మాట్లాడుతూ పాఠశాలల్లో రక్షాబంధన్ వేడుకలు సాధారణంగా సోదర సోదరీమణుల మధ్య ప్రేమ, అనుబంధాన్నిపెంపొందించే కార్యక్రమాలతోజరుగుతాయి అన్నారు. అక్క తమ్ముడు,అన్నా చెల్లెళ్లకు ప్రతీకగాఈరాఖీ పండుగను జరుపుకుంటారని మనం ఒకరికి ఒకరు రాఖీ కట్టుకుంటూ నేను నీకు రక్ష ,నువ్వునాకురక్ష మనందరం దేశానికిరక్ష అంటూ రాఖీకట్టుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు భాగ్యలక్ష్మి, ఇంద్రాణి,శ్రీకాంత్, లావణ్య, చెన్నమ్మ, విద్యార్థులు పాల్గొన్నారు.

## అన్నాసాగర్‌లో మొక్కలకు రక్షాబంధన్

**భూత్పూర్,ఆగస్టు7,ప్రభాతవార్త:** వృక్షోరక్షితి రక్షతహ అన్న సామెతను పాఠశాల చిన్నారులు నిజం చేస్తున్నారు.వృక్షాలను రక్షిస్తే అవి మనల్ని రక్షిస్తాయని పేర్కొంటూ చిన్నారులు మొక్కలకు రాఖీలను కట్టి సమాజానికి మంచి సందేశాన్ని ఇచ్చారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయుడు గుముడాల చక్రవర్తిగౌడ్‌తో పాటు ఇతర ఉపాధ్యాయులు జ్యోతి,అన్నెలియోనా తదితరులు పాల్గొన్నారు.


మొక్కలకు రాఖీలు కడుతున్న పాఠశాల చిన్నారులు

## విద్యుత్ షాక్‌తో వ్యక్తికి తీవ్ర గాయాలు

**మక్తల్ టౌన్, ఆగస్టు 7 ప్రభాతవార్త:** మక్తల్ మండలం ఉప్పరపల్లి గ్రామానికి చెందిన రవీందర్ రెడ్డి అనే వ్యక్తి విద్యుత్ షాక్‌కు గురై స్వల్ప గాయాలతో బయటపడ్డాడు. వివరాల్లో కెళ్తే రైతు తన పొలానికి విద్యుత్ సరఫరా ఆగిపోవడంతో విద్యుత్ లైన్మెన్ కు ఫోన్ చేసి ఎల్సి తీసుకొని పనులు చేస్తుండగా విద్యుత్ ఘాతానికి గుర య్యాడు. సంబంధిత లైన్మెన్ విద్యుత్ సరఫరా ఎల్సి తీసుకొనే విషయంలో తప్పిదం జరిగిందని దానివల్ల వ్యక్తికి కరెంట్ షాక్ కు గురయ్యాడనీ వ్యక్తికి గాయాలు కావడంతో ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. చికిత్స నిమిత్తం ఎస్సై భాగ్యలక్ష్మిరెడ్డి వ్యక్తి బాగోగుల గురించి తెలుసుకొన్నారు. ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స నిమిత్తం సొంత గ్రామానికి తరలించడం జరిగింది.

## కమిషనర్‌కు ఏడవ వార్డు సభ్యుల వినతి


వినతి పత్రం అందజేస్తున్న దృశ్యం

**నారాయణపేట టౌన్, ఆగస్టు7 ప్రభాతవార్త:** ఈ నెల9న నారాయణపేట పట్టణంలోని ఏడవ వార్డులో జరిగే శ్రీశ్రీశ్రీ జగలింగేశ్వర స్వామి జాతర మహోత్సవం సందర్భంగా మున్సిపాలిటీ అధికారులు చెత్త బండిని ఏర్పాటు చేయాలని కోరుతూ గురువారం ఆలయ కమిటీ సభ్యులతో పాటు వార్డు సభ్యులు మున్సిపల్ కమిషనర్‌కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దేవాలయ పరిసరాల్లో పేరుకుపోయిన చిత్తాను తొలగించి భక్తుల సౌకర్యార్థం మంచినీటి సౌకర్యం కల్పించాలన్నారు. ఆలయం వరకు వీధి దీపాల సౌకర్యం కల్పించాలన్నారు. రోడ్డుకు ఇరువైపులా పిచ్చి మొక్కలను తొలగించే చూడాలన్నారు. భక్తులకు అన్నదాన కార్యక్రమం ఉంటుందనిచెత్త బండిని ఏర్పాటు చేయాలని కోరారు. వినతిపత్రం అందించిన వారిలో ఆలయ కమిటీ సభ్యులు, ఏడవ వార్డు పెద్దలు తదితరులు ఉన్నారు.

## కంసానిపల్లిలో అంగన్‌వాడీ కార్యకర్త మృతి

**ఉప్పునుంతల, ఆగష్టు7 ప్రభాతవార్త :** మండలంలోని కంసాని పల్లి గ్రామానికి చెందిన ఎల్ల పాకుల ఎల్లమ్మ అనే అంగన్వాడి కార్యకర్త గురువారం అనారోగ్యంతో మృతి చెందినట్లు కుటుంబ సభ్యులు పేర్కొన్నారు.గత కొన్నిరోజుల నుంచి అనారోగ్యంతో హైదరాబాదులోని ప్రైవేట్ ఆస్పత్రిలో చికిత్స పొందుతూ గురువారం మృతి చెందినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. అంగన్వాడీ కార్యకర్త ఎల్లిపాకుల ఎల్లమ్మ మృతి చెందినట్లుసమాచారం అందుకున్న ఐసిడిఎస్ బల్మూర్ ప్రాజెక్ట్ సిడిపిఓ దమయంతి, ఐసిడిఎస్ సూపర్వైజర్ బిపాసా,అంగన్వాడి కార్యకర్తలు హుటాహుటిన కంసానిపల్లి గ్రామానికి వెళ్లారు.మృతురాలి ఎల్లమ్మ మృతదేహం వద్ద పూల మాలలు వేసి నివాళులు అర్పించారు.అనంతరం మృతురాలి కుటుంబ సభ్యులను పరామర్శించి తక్షణ సహాయం కింద రూ 20 వేలు అందజేశారు. పరామర్శించిన వారిలో సిడిపిఓ దమయంతి తో పాటు బిపాషా, అంగన్వాడి కార్యకర్తలు పాల్గొన్నారు. గ్రామంలో అంగన్ వాడీ కార్యకర్త ఎల్లపాకుల ఎల్లమ్మ అనారోగ్యంతో మృతి చెందడంతో మాజీ సర్పంచ్ సీనియర్ న్యాయవాది కర్నె లక్ష్మి నారాయణలతో పాటు గ్రామస్తులు సంతాపం వ్యక్తం చేశారు. గతంలో మృతురాలి భర్త చనిపోగా ముగ్గురు కుమారులు ఉన్నారు.


ఎల్లమ్మ కుటుంబానికి తక్షణ సహాయం అందజేస్తున్న సిడిపిఓ దమయంతి

# తల్లిపాలే శ్రేయస్కరం

◆తల్లిపాల వారోత్సవాల్లో కలెక్టర్ విజయేంద్ర బోయి
◆కలెక్టరేట్‌లో ఘనంగా చేనేత దినోత్సవం



చెక్కును అందజేస్తున్న కలెక్టర్, మార్కెట్ కమిటీ చైర్‌పర్సన్

**మహబూబ్‌నగర్ బ్యూరో, ఆగస్టు7, ప్రభాతవార్త:** తల్లిపాలు శిశువు ఆరోగ్యానికి ఎంతో శ్రేయస్కరమని జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి అన్నారు. గురువారం తల్లిపాల వారోత్స వాల లో భాగంగా పాత పాలమూరు అర్బన్ హెల్త్ సెంటర్ లో నవోదయ నర్సింగ్ కాలేజి విద్యార్థినిలు నిర్వహించిన అవగాహన కార్యక్రమం లో కలెక్టర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ శిశువు ఆరోగ్యానికి తల్లి పాలు ఎంతో శ్రేష్ఠమని అన్నారు. ఫ్యామిలీ హెల్త్ సర్వే ప్రకారం అప్పుడే పుట్టిన శిశువుకు కేవలం 40 శాతం తల్లులు మాత్రమే తల్లి పాలు ఇవ్వడం జరుగుతుందని,ఇది తీవ్రమైన విషయంగా భావించాలి అన్నారు.బిడ్డ పుట్టిన గంటలోపే తల్లి పాలు పట్టాలితల్లి పాలే శిశువులకు మొదటి ఆరు నెలల వరకు ఉత్తమమైన ఆహారం.50 శాతం మంది తల్లులు మొదటి ఆరు నెలలు తల్లి పాలు ఇవ్వడం లేదని తెలిపారు తల్లి బిడ్డ ఆరోగ్యానికి కానీసం 6 నెలల వరకు కేవలం తల్లి పాలు పట్టాలితల్లి పాలల్లో శిశువుఎదుగుదలకు అవసరమైనఅన్ని పోషకాలు ఉంటాయి. కార్యక్రమంలో నర్సింగ్ విద్యార్థినిలు,తల్లులుపాల్గొన్నారు .అనంతరం పాత పాలమూరు లో ఇందిరమ్మ ఇంటి నిర్మాణం ముగ్గు పోసకున్న లబ్ధిదారు చిత్రంతో మాట్లాడి ఇంటి నిర్మాణం త్వరగా పూర్తి చేసుకోవాలని అన్నారు.ఈ కార్యక్రమం లో అర్బన్ హెల్త్ సెంటర్ మెడికల్ ఆఫీసర్ తదితరులు ఉన్నారు.

**కాలానుగుణంగా ఉత్పత్తులు ఉండాలి:** మారుతున్న కాలాని కనుగుణంగా చేనేత కార్మికులు చేనేత ఉత్పత్తులు డిజైన్ లు రూపొందించాలని జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి సూచించారు. గురువారం జాతీయ చేనేత దినోత్సవం సందర్భంగా సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయం సమావేశ మందిరం లో ఏర్పాటు చేసిన సమావేశం లో జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ మహబూబ్ నగర్ ఉమ్మడి జిల్లా గద్వాల,నారాయణ పేట,అమరచింత,కొత్తకోట లు చేనేత వస్త్రాలు ప్రసిద్ధి గాంచినట్లు తెలిపారు.మార్కెట్ కమిటీ చైర్‌పర్సన్ బెక్కరిఅనితా మధుసూదన్‌రెడ్డి మాట్లాడుతూ వారంతో ఒకరోజు చేనేత వస్త్రాలు ధరించేలా ఆదేశాలు ఇవ్వాలని కోరారు. నేతన్న పొదుపు భద్రత కింద రూ.1148800 చెక్కును అందజేశారు. జడ్.పి.సి.ఈ.ఓ వెంకట రెడ్డి, డి ఈ.ఓ ప్రవీణ్ కుమార్,డి.పి.అర్.ఓ శ్రీనివాస్,జిల్లా గిరిజన అభివృద్ధిఅధికారి జనార్ధన్,జిల్లా క్రీడలు,యువజన అధికారి శ్రీనివాస్,ఎస్.సి.కార్పొరేషన్ ఈ.ఓ సంతోష్,చేనేత జౌళి శాఖ డి.ఓ రాజేష్ బాబు, ఏ.డి. ఓ లావణ్య,సిబ్బంది పాల్గొన్నారు.

# ప్రతి దరఖాస్తుకు శాశ్వత పరిష్కారం అందించాలి

- రెవెన్యూ సిబ్బంది ప్రజలకు అందుబాటులో ఉండాలి
- నాగర్‌కర్నూల్ జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్

**వంగూరు, ఆగస్టు 7 (ప్రభాతవార్త):** రైతులు ప్రజలు చేసుకున్న ప్రతి దరఖాస్తుకు శాశ్వత పరిష్కారం అందేలా రెవెన్యూ అధికారులు చొరవ తీసుకోవాలని జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ అన్నారు. గురువారం వంగూరు మండల తహసీల్దార్ కార్యాలయాన్ని జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఇటీవల నిర్వహించిన భూ భారతి రెవెన్యూ సదస్సుల్లో రైతులు చేసిన దరఖాస్తుల పరిణామాలపై తహసీల్దారును ప్రశ్నించారు. వచ్చిన దరఖాస్తుల్లలో ఆయా మాడ్యూల్స్‌లో ఎన్ని అర్జీలు పరిష్కరించారు,ఎన్ని పెండింగ్‌లో ఉన్నాయి, ఎంత మందికి నోటీసులు ఇచ్చారు, క్షేత్రస్థాయి పరిశీలన ప్రక్రియ పూర్తయ్యిందా తదితర వివరాలను అడిగి తెలుసుకున్నారు. భూభారతి దరఖాస్తులకు అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలని, అర్జీల పరిష్కారంలో జాప్యం జరుగకుండా రోజువారీగా దరఖాస్తుల పరిశీలనను పర్యవేక్షిస్తూ, వేగవంతంగా వాటిని పరిష్కరించేందుకు చిత్తశుద్ధితో కృషి చేయాలని కలెక్టర్ ఆదేశించారు. నూతనంగా వస్తున్న రేషన్ కార్డుల దరఖాస్తులపై ప్రత్యేక దృష్టి సారించాలని కలెక్టర్ అన్నారు. దరఖాస్తులు స్వీకరించి పెండింగ్‌లో ఉంచకూడదని, వ్యవస్థను వేగవంతంగా నడిపి ప్రజలకు వేగంగా సేవలు అందించాలన్నారు. ప్రతి సమస్యను నిర్లక్ష్యం చేయకుండా, ప్రజా విజ్ఞప్తులను ప్రభుత్వ విధానాల ప్రకారం పరిష్కరించేలా రెవెన్యూ అధికారులు చొరవ చూపాలని కలెక్టర్ అన్నారు. కార్యక్రమంలో తహసీల్దార్ మురళీమోహన్, డీటీ సుదర్శన్‌రెడ్డి, ఆర్‌ఐ శేఖర్ సిబ్బంది పాల్గొన్నారు.



రికార్డులను పరిశీలిస్తున్న జిల్లా కలెక్టర్

### భోజనంలో నాణ్యత లోపిస్తే కఠిన చర్యలు : జిల్లా కలెక్టర్

**కల్వకుర్తి, ఆగస్టు 7 (ప్రభాతవార్త):** విద్యార్థులకు అందించే భోజనం విషయంలో నాణ్యత లోపిస్తే కఠిన చర్యలు తప్పవని నాగర్‌కర్నూల్ జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ హెచ్చరించారు. కల్వకుర్తి పట్టణంలోని జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలలో జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ విద్యార్థులతో కలిసి గురువారం మధ్యాహ్న భోజనం చేశారు. గురువారం కల్వకుర్తి పట్టణంలోని జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలలో స్టోర్ రూమ్, కిచెన్, డైనింగ్ హాల్, డార్మెటరీ, బాత్‌రూంలు, లైబ్రరీ తదితర వాటిని పరిశీలించారు. విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించే విషయంలో రాజీ పడే ప్రసక్తే లేదని, నాణ్యత లోపిస్తే అధికారులపై వేటు వేసేందుకు వెనుకాడబోనని కలెక్టర్‌బాదావత్ సంతోష్ హెచ్చరించారు.రాష్ట్ర ప్రభుత్వం ప్రభుత్వ విద్యకు అధిక ప్రాధాన్యత ఇస్తుందని, ప్రభుత్వ పాఠశాలలో మెస్ ఛార్జీలు, కాస్మోటిక్ తదితర ఖర్చులన్నింటినీ 40 శాతం మేర పెంచిందని విద్యార్థులకు ఈ అవకాశాలను సద్వినియోగ పరచుకొని, భవిష్యత్తులో ఉన్నత స్థితిలోకి రాణించాలని కలెక్టర్ ఈ సందర్భంగా ఆకాంక్షించారు. విద్యార్థులు ఉజ్వల భవిష్యత్తును తీర్చిదిద్దే బాధ్యత ఉపాధ్యాయుల పైనే ఉంటుందని కలెక్టర్ ఈ సందర్భంగా గుర్తు చేశారు. మధ్యాహ్నం భోజనం ఉపాధ్యాయులందరూ పర్యవేక్షించాలని దుమ్ము,ధూళి లేని బియ్యం శుభ్రంగా కడిగి భోజనం వండే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు.పాఠశాలలో విద్యార్థులతో ప్రతిరోజు మధ్యాహ్న భోజనం ఎలా ఉంటుందని అడిగి తెలుసుకున్నారు. పాఠశాల ఆవరణను పరిశుభ్రంగా ఉంచాలని ఉపాధ్యాయులకు సూచించారు.విద్యార్థులందరూ కష్టపడి చక్కగా చదువుకోవాలని హితవు పలికారు. విన్నూతమైనఆలోచనలను నేర్చుకుని సమయం వృధా చేయకుండా ప్రణాళికాబద్ధంగా ముందుకెళ్లాలని, ప్రభుత్వం అందిస్తున్న సదుపాయాలను సద్వినియోగం చేసుకోవాలని, ఉన్నతంగా చదువుకుని నాగర్ కర్నూల్‌జిల్లాకు మంచి పేరు తీసుకురావాలని కోరారు.

### రిజిస్టర్లలో లోపాలు, అధికారులపై కలెక్టర్ ఆగ్రహం

**నాగర్‌కర్నూల్ ప్రతినిధి, ఆగస్టు 7 ప్రభాతవార్త:** ఎరువుల దుకాణాల్లో ఎరువుల బస్తాలను ఎంఆర్‌పీ ధరల కన్నా అధిక ధరలకు విక్రయిస్తే రిజిస్టర్‌లో నమోదు వ్యత్యాసాలు ఉంటే చర్యలు తప్పవని జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ అన్నారు. గురువారం నాగర్‌కర్నూల్ జిల్లాకలెక్టర్ బాదావత్ సంతోష్ కల్వకుర్తి పట్టణంలోని ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు. రిజిస్టర్లలో నమోదు చేసిన ఎరువుల విక్రయ వివరాలు మరియు నిబంధనల ప్రకారం ఉండకపోవడాన్ని కలెక్టర్ గమనించారు. రైతుల వివరాలు రిజిస్టర్లలో సక్రమంగా లేకపోవడాన్ని జిల్లా కలెక్టర్ తీవ్రంగా తప్పుపట్టారు. సరైన పత్రాలు ఎందుకు అందుబాటులో ఉంచలేదని అధికారులను ప్రశ్నించారు. పత్రాలు లేకపోతే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. కల్వకుర్తి వ్యవసాయ సహకార సంఘానికి 405 మెట్రిక్ టన్నుల యూరియాను అందించడం జరిగిందని, ఇప్పటివరకు 395 మెట్రిక్‌టన్నుల యూరియాను రైతులకు అందజేసినట్లు రిజిస్టర్లు నమోదు చేశారని, ఒక్కో రైతుకు సరఫరా కన్నా ఎక్కువ యూరియాను అందిం చడంపై కలెక్టర్ ఆగ్రహం వ్యక్తం చేశారు. రైతుల వ్యవసాయ పంటల ఆధారంగా యూరియాను అందించాలని ఇదివరకే అనేకమార్లు ఆదేశించిన, ఎందుకు పాటించలేదని కలెక్టర్ అధికారులను ప్రశ్నించారు. రైతులకు అవసరానికి మించి ఎరువులు ఇవ్వరాదని, దానివల్ల కృత్రిమ కొరతలు ఏర్పడే అవకాశముందని హెచ్చరించారు. అన్ని ఎరువుల దుకాణాల వద్ద నిల్వలు మరియు ధరల వివరాలు బోర్డులపై స్పష్టంగా చూపించాలనీ సూచించారు. డిఎపి, యూరియా, జిప్సంవంటి ఎరువులనిల్వల పరిస్థితిని పరిశీలించారు. అమ్మిన ప్రతి బస్తా పూర్తి వివరాలు రిజిస్టర్లలో నమోదు చేయాలని స్పష్టంగా ఆదేశించారు. వ్యవసాయ సహకార సంఘం సీఈఓ వెంకట్ రెడ్డి ఇతర అధికారులు తదితరులు కలెక్టర్ వెంట ఉన్నారు.

### కలెక్టర్‌కు రాఖీలు కట్టిన విద్యార్థినులు

**నాగర్‌కర్నూల్ ప్రతినిధి, ఆగస్టు 7 ప్రభాతవార్త:** సంస్కృతి పరిరక్షణకు రాఖీ పండుగ ప్రాధాన్యం, సోదరభావానికి నిలయం రాఖీ పండుగ అని నాగర్ కర్నూల్ జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ అన్నారు. అన్నా-చెల్లెళ్ల అనుబంధానికి ప్రతీకగా నిలిచే రాఖీ పండుగ సందర్భంగా నాగర్ కర్నూల్ జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ జిల్లాలోని మహిళా సోదరీ మణులకు హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు. గురువారం కలెక్టర్ కార్యాలయంలో నిర్వహించిన కార్యక్రమంలో నాగర్‌కర్నూల్‌లోని ఓ ప్రైవేట్ పాఠశాల చిన్నారులు కలెక్టర్‌కు రాఖీ కట్టి ఆశీర్వాదం పొందారు. ఈకార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు, ఇతర అధికారులు పాల్గొన్నారు.



# జీవో ఎంస్ నెం.60ను వెంటనే అమలు చేయాలి

**మమహబూబ్‌నగర్ బ్యూరో, ఆగస్టు7,ప్రభాతవార్త:** హబూబ్‌నగర్ లో విధులు నిర్వర్తిస్తున్న బోధనేతర ఉద్యోగులు, జీవో ఎంస్ నెం.60ను వెంటనే అమలు చేయాలని విశ్వవిద్యాలయ రిజిస్ట్రార్‌ను కోరారు. తమ వేతనాల పెంపు, ఇతర ఆర్థిక సౌకర్యాల అంశంపై సంబంధిత ప్రభుత్వ ఉత్తర్వులు అమలు కాకపోవడం వల్ల అనేక ఆర్థిక సమస్యలు ఎదురవుతున్నాయని వారు తెలిపారు. వేతనాల పెంపు నిర్ణయం త్వరితగతిన అమలవ్వాలని, అందుకు సంబంధించిన ఆదేశాలు ఇచ్చి న్యాయం చేయాలని విజ్ఞప్తి చేశారు.అదే సమయంలో, ప్రస్తుత బోధనేతర ఉద్యోగుల సంఘం కార్యవర్గం చురుకుగా పనిచేయకపోవడం, విభేదాలు, బెదిరింపులు,అసహకార వాతావరణం కొనసాగుతున్నందున కార్యవర్గాన్ని రద్దు చేసి కొత్త కార్యవర్గం ఏర్పాటు చేయడానికి అనుమతివ్వాలని కోరారు. ఈ అంశంపై ఇప్పటికే 08052025న రాసిన లేఖకు ఎలాంటి స్పందన రాకపోవడం వల్ల మరల వినతి చేసుకోవాల్సి వచ్చిందని తెలిపారు.

## సొంత ఇంటిని తలపించేలా స్కూల్ ఉండాలి

మొదటి పేజీ తరువాయి భాగం..

సిబ్బందిని ఆదేశించారు. ఆరోగ్య పరమైన జాగ్రత్తలు ప్రతీ విద్యార్థి పాటించాలని అన్నారు.భోజనం చేస్తున్న ఉన్న విద్యార్థులతో కలెక్టర్ మాట్లాడి విద్యార్థులను భోజనం ఎలా ఉంది స్నాక్స్‌లో ఎం ఇస్తారు తదితర ప్రశ్నలు అడిగి సమాధానాలు రాబట్టి జిల్లా కలెక్టర్ సంతృప్తిని వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో మైనారిటీ అధికారి రషీద్, ప్రిన్సిపాల్ ఖాజా మెహబూబ్ విద్యార్థులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఏసీబీకి వలలో ఇరిగేషన్ డిఈ

మొదటి పేజీ తరువాయి భాగం..

డిమాండ్ చేయడంతో చేసేది ఏమీ లేక 11 వేలకు ఒప్పందం చేసుకొని ఏసీబీ అధికారులను ఆశ్రయించడం జరిగింది. గురువారం రోజు ఏసీబీ అధికారులు ఇరిగేషన్ డిఈ శ్రీకాంత్ నాయుడుకి 11000 రూపాయలు ఇస్తుండగారెడ్డి హ్యాండ్‌గా పట్టుకొని అరెస్టు చేశారు. పట్టుబడిన ఇరిగేషన్ డిఈ శ్రీకాంత్ నాయుడు ను అరెస్టు చేసిఏసీబీకోర్టులో హాజరుపరుస్తామని ఏసీబీఅధికారులు తెలిపారు.

## రెండు గంటలు.. కుండపోత

మొదటి పేజీ తరువాయి భాగం..

ప్రాంగణంలోకి పెద్ద ఎత్తున భర్త నీరు చేరుకుంది. జడ్చర్ల నియోజకవర్గం మీదుగా దుందుభి ఉధృతంగా ప్రవహిస్తున్నది. జడ్చర్ల నియోజకవర్గంలోనిగైరాన్ తండాలో భారీవర్షానికి ఇల్లు నేలమట్టం అయింది. దీంతో తల్లీ తండ్రులు లేని పిల్లలు పాత్లావత్ స్వప్న ,చరణ్ గూడులేని పక్షులయ్యారు. ప్రభుత్వం స్పందించి తమన ఆదుకోవాలని కోరుతున్నారు.

## తల్లిపాలే బిడ్డకు ఆరోగ్యం

మొదటి పేజీ తరువాయి భాగం..

ద్వారా కలిగే ప్రయోజనాలపై తల్లులకు అవగాహన కల్పించాలని సూచించారు. ఎన్ఆర్‌సి విభాగం వినియోగాన్ని ఇంప్రూవ్ చేసే విధంగా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ సూచించారు. నవజాత శిశువుల ఇంక్యుబేటర్ గదిని పరిశీలించిన కలెక్టర్ సదుపాయాల గురించి ఆరా తీశారు. ఆస్పత్రి లో రోగులను కింద కూర్చోకుండా అదనపు బెంచీలు ఏర్పాటు చేయాలన్నారు. జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి శ్రీనివాసులు, జిల్లా సంక్షేమ అధికారి సుధారాణి, మెడికల్ కళాశాలప్రిన్సిపల్, జిజిహెచ్ సూపరింటెండెంట్, ప్రోగ్రామ్ ఆఫీసర్ సాయినాథ్ రెడ్డి, రామచందర్, ఇతర అధికారులు తదితరులు కలెక్టర్ వెంట ఉన్నారు.

## సమయపాలన పాటించని వైద్యులపై కలెక్టర్ సీరియస్

మొదటి పేజీ తరువాయి భాగం..

ఆసుపత్రికి సకాలంలో రాకపోవడం వలన కలెక్టర్ బాదావత్ సంతోష్ సమయపాలన పాటించని వైద్యులపై గుస్సా అయ్యారు. గురువారం వంగూరు మండల కేంద్రంలోని సామాజిక ఆరోగ్య కేంద్రాన్ని జిల్లాకలెక్టర్ బాదావత్ సంతోష్ ఆకస్మిక తనిఖీ నిర్వహించారు. కలెక్టర్ ఆసుపత్రిని తనిఖీ చేసిన సమయంలో ఆస్పత్రిలో విధులు నిర్వహిస్తున్న వైద్యులు వైద్య సిబ్బంది ఆ సమయానికి రాకపోవడం వలన కలెక్టర్ వారిపై సీరియస్ అయ్యారు. ఆస్పత్రిలో స్టాఫ్ నర్స్ మాత్రమే ఉండడం వలన మిగతా సిబ్బంది ఎందుకు సమయానికి రాలేదని ప్రశ్నించారు. ఈ సందర్భంగా కలెక్టర్ ఆరోగ్య కేంద్రాలలోని విధుల నిర్వహణ, వైద్య సిబ్బందిహాజరు,సేవల నాణ్యత వంటి అంశాలను సమీక్షించారు. వైద్యులు సమయానికి విధుల్లో ఉండి ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాల్సిన బాధ్యత ఉందని కలెక్టర్ పేర్కొన్నారు. ప్రభుత్వ వైద్య వ్యవస్థపై ప్రజలకు నమ్మకం పెరగాలంటే, వైద్యులు నిర్లక్ష్యంచేయకుండా సమయపాలన పాటించి క్రమశిక్షణతో విధులు నిర్వర్తించాలని సూచించారు. ఆసుపత్రిలో ఔషధ నిల్వలను ఈడిడి రిజిస్టర్‌ను పరిశీలించిన కలెక్టర్ ప్రసవాలపై ఆరా తీశారు.గర్భిణీల ఆరోగ్యాన్ని దృష్టిలో ఉంచుకొని పౌష్టికాహారం, వ్యాయామం, వైద్య పరీక్షలపై సిబ్బంది అవగాహన కల్పించాలని అన్నారు. గర్భిణుల ఎ.ఎన్.సి పరీక్షలు సకాలంలో నిర్వహించి, సాధ్యమైన మేరకు సాధారణ ప్రసవాలను ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలోనేనిర్వహించేందుకు తగినఏర్పాట్లు చేపట్టాలని సూచించారు.ఇది గ్రామీణమహిళలకు భద్రతతో కూడిన ఆరోగ్య సంరక్షణను అందించడంలో మేలైన మార్గమని జిల్లా కలెక్టర్ తెలిపారు. వాతావరణ పరిస్థితుల దృష్ట్యా జ్వరం,జలుబు, దగ్గువంటి లక్షణాలతో వచ్చే రోగులందరికీ రక్తపరీక్షలు నిర్వహించా లని, డెంగ్యూ, మలేరియా వంటి వ్యాధుల నిర్ధారణకు అవసర మైన పరీక్షలపైనా దృష్టి పెట్టాలని పేర్కొన్నారు. పాజిటివ్ రిపోర్టులు వచ్చినపుడు వాటిని నిర్ధారించేందుకు ఎలిజా పరీక్షల కోసం టిహబ్‌కు రక్త నమూనాలు పంపించాలని వైద్య సిబ్బందికి ఆదేశించారు. ముఖ్యంగాపాము కాటు,కుక్క కాటు వంటి ప్రమా దాలకు సంబంధించి వ్యాక్సిన్లు క్రమంగా నిల్వలో ఉంచాలని ఆదేశించారు. ఆసుపత్రిలో మౌలిక సదుపాయాలపై కూడా కలెక్టర్ సమీక్ష చేశారు. శుభ్రత, డ్రగ్ స్టోర్ నిర్వహణ, ఫైలింగ్ సిస్టమ్, రోగుల కోసంఉండే ఏరియా వంటి విషయాలను పరిశీలించారు. వైద్యులు ప్రజలకుఅందుబాటులో ఉండాలని,ఎటువంటి అడ్డంకులు లేకుండా సేవలుఅందించేలా తమ విధుల్లో నిబద్ధత చూపిం చాలని కలెక్టర్ చెప్పారు. ప్రజలకు ప్రభుత్వ వైద్య సేవలపై విశ్వాసం పెరగాలంటే ప్రతి ఆరోగ్య కేంద్రం బాధ్యతతో పనిచే యాల్సిన అవసరం ఉందన్నారు. అధికారులు నిర్లక్ష్యం వహిస్తే ఎంతటి వారి పైన అయినా కఠిన చర్యలు తప్పవని కలెక్టర్ హెచ్చరించారు.

## అంధకారంలో ఎల్బీనగర్ కాలనీ

**మక్తల్ టౌన్, ఆగస్టు7 ప్రభాతవార్త:** మక్తల్ మున్సిపాలిటీ పరిధిలో గ్రంథాలయం సమీపంలో ఉన్న ఎల్బీనగర్ కి వెళ్లే బాటలో రాత్రిపూట లైట్లు వెలుగక నిర్మానుష్య ప్రాంతంగా మారింది. మునిసిపాలిటీ అధికారులదృష్టికి తీసుకెళ్లగా సంబంధిత అధికారి వచ్చి పరిశీలించినా ఇప్పటికీ సమస్య అలాగే మిగిలి పోయిందని ఆ ప్రాంత కాలనీవాసులు వాపోతున్నారు. ఎల్బీనగర్ కాలనీ పరిసర ప్రాంతంలో రాత్రిపూట కుక్కల బెడద తీవ్రంగా ఉండడంతో వీధిదీపాలు ఏర్పాటు చేస్తే ఇబ్బంది ఉండదని స్థానికులు కోరుతున్నారు.

## అనుమానస్పద స్థితిలో వ్యక్తి మృతి

**నాగర్‌కర్నూల్ ప్రతినిధి, ఆగస్టు7 ప్రభాతవార్త:** అనుమానస్పద స్థితిలో వ్యక్తి మృతి చెందిన సంఘటన గురువారం జిల్లా కేంద్రంలోని శ్రీపురం రోడ్‌లోని సాయి వైన్స్ ఆవరణలో చోటు చేసుకుంది. స్థానికులు పోలీసులకు సమాచారం చేరవేయడంతో సంఘటన స్థలానికి చేరుకున్న ఏఎస్ఐ చంద్రయ్య మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ప్రభుత్వాసుపత్రికి తరలించారు. మృతుడికి సంబంధించిన ఎలాంటి వివరాలు లభ్యం కాలేదని, మృతుడి ఆచూకీ ఎవరికైనా తెలిస్తే పోలీసులకు సమాచారం ఇవ్వాలని ఏఎస్ఐ చంద్రయ్య అన్నారు. సంఘటనపై కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

# ఎరువుల కొరత లేకుండా చర్యలు తీసుకోవాలి

◆ప్రతి ఎరువుల దుకాణం ఎదుట ఎరువుల నిల్వ, ధరల సూచిక బోర్డు తప్పనిసరి : వనపర్తి జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి



రాజారామ్ ట్రేడర్స్ ఎరువుల దుకాణాన్ని తనిఖీ చేసిన కలెక్టర్

**వనపర్తి, ఆగస్టు 7 ప్రభాతవార్త:** జిల్లాలో రైతులకు కావాల్సిన ఎరువులకు సంబంధించి కొరత లేకుండా పకడ్బందీ చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి ఆదేశించారు. గురువారం జిల్లా కేంద్రంలోని గాంధీచౌక్‌లో ఉన్న రాజారామ్ ట్రేడర్స్ ఎరువుల దుకాణాన్ని కలెక్టర్ ఆకస్మి కంగా తనిఖీ చేశారు.దుకాణంలో ఎరువుల నిల్వకు సంబంధించిన వివరాలను అడిగి తెలుసు కున్నారు. కలెక్టర్ మాట్లాడుతూ అన్ని ఎరువుల దుకాణాల బయట నిలువ, ధరల సూచిక బోర్డు ఉండేవిధంగా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. డిఎపి, యూరియా, జిప్సం, ఫాస్ఫరస్ వంటి ఎరువుల వివరాలు సూచిక బోర్డుపై ఉండాలని చెప్పారు.ప్రతి ఎరువుల దుకాణం ముందు ఎరు వుల నిల్వ, ధరల సూచిక బోర్డు ఉండే విధంగా చర్యలు తీసుకోవాలని వ్యవసాయ శాఖ అధికారి ఆంజనేయులు గౌడ్ ను సూచించారు. యూరియా నిలువలు, డిఏపి నిలువలు ఆన్లైన్ లో నిక్షిప్తం ఉన్న నిల్వలతో సరిపోల్చి చూసారు. జిల్లాలో రైతులకు సరిపడా యూరియా, ఇతర ఎరువులు ఉన్నాయని, కొరత లేకుండా చూసుకోవాలని సూచించారు. మండల వ్యవసాయ అధికారులు ఎప్పటికప్పుడు పర్యవేక్షణ చేయాలని ఆదేశించారు. జిల్లా వ్యవసాయ అధికారి ఆంజనేయులు గౌడ్, ఇతర అధికారులు తదితరులు కలెక్టర్ వెంట ఉన్నారు.

# విద్యార్థుల్లో నైపుణ్యం పెంపొందేలా నాణ్యమైన విద్యను అందించాలి

◆ గద్వాల జిల్లా కలెక్టర్ బి.యం సంతోష్



విద్యార్థుల సామర్థ్యాన్ని పరీక్షిస్తున్న కలెక్టర్ సంతోష్

**గద్వాల టౌన్, ఆగస్టు7, ప్రభాతవార్త:** విద్యార్థుల్లో నైపుణ్యం పెంచేలా నాణ్యమైన విద్యను అందిం చాలని, విద్యార్థులందరూ ఏకరూప దుస్తులను తప్పక ధరించాలనీ జిల్లా కలెక్టర్ బి.యం. సంతోష్ అన్నారు. గురువారం జిల్లా కేంద్రంలోని జమ్మిచేడులోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను ఆయన ఆకస్మికంగా సందర్శించారు. పాఠశాలలోని వసతులు, విద్యార్థుల హాజరు రిజిస్ట ర్లు, ఏకరూప దుస్తులను పరిశీలించారు.10వ తరగతి విద్యార్థులతో మాట్లాడుతూ వారితో ఇంగ్లీషు పాఠ్యంలోని పేరాగ్రాఫ్‌ను చదివించారు. చాలా మంది విద్యార్థులు సరైన ప్రతిభ చూపలేక పోవడంతో, కలెక్టర్ అసంతృప్తి వ్యక్తపరిచారు. చదువులో వెనుకబడిన పిల్లలపై ప్రత్యేక శ్రద్ధ పెట్టాలని,ప్రత్యేక తరగతులునిర్వహించాలని, తెలుగుతో పాటు ఆంగ్ల భాషలో కూడా విద్యార్థులకు మంచి ప్రావీణ్యం కల్పించాలని ఉపాధ్యాయులను ఆదేశించారు. విద్యార్థుల హాజరును సాంకేతి కంగా పర్యవేక్షించేందుకు ఫేషియల్ రికగ్నిషన్ వ్యవస్థను నిత్యం వినియోగించాలని అన్నారు. పాఠశాలలో విద్యార్థులందరు ఏకరూప దుస్తులు ధరించకపోవడం పట్ల ఆగ్రహం వ్యక్తపరిచారు. ప్రతి విద్యార్థి క్రమశిక్షణ,పట్టుదలతో చదువుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ప్రధాన ఉపాధ్యాయురాలు జ్యోతి,పాఠశాల సిబ్బంది, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## ఈవిఎంల భద్రత పటిష్టంగా వుండాలి : జిల్లా కలెక్టర్

**గద్వాల టౌన్,ఆగస్టు 7, ప్రభాతవార్త:** ఈవీఎంలు భద్రపరిచిన స్ట్రాంగ్ రూమ్ వద్ద భద్రత పటిష్టంగా ఉండాలని జిల్లా కలెక్టర్ బి.యం.సంతోష్ అన్నారు. జోగులాంబ గద్వాల జిల్లా కలెక్టర్ కార్యాలయ ఆవరణలో గల గోదాములో ఎలక్ట్రానిక్ ఓటింగ్ యంత్రాలు (ఈవీఎం) లను భద్రపరిచిన స్ట్రాంగ్ రూమ్ ను జిల్లా కలెక్టర్ సంతోష్ గురువారం సంబంధిత అధికారులు,వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులతో కలిసి తనిఖీ చేశారు.ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు ప్రతి నెలకు ఒకసారి నిర్వహించే సాధారణ తనఖిలో భాగంగా కలెక్టర్ ఈ తనిఖీ నిర్వహించారు. ఈ సందర్భంగా స్ట్రాంగ్ రూమ్ నిర్వహణకు సంబంధించిన రికార్డులను తనిఖీ చేశారు. స్ట్రాంగ్ రూమ్ భద్రతలో భాగంగా ఏర్పాటు చేసిన సీసీ కెమెరాలు పనితీరును పరిశీలించారు. ఈ కార్యక్రమంలో గద్వాల డిప్యూటీ తహసీల్దార్ అజిత్, ఎన్నికల విభాగం సూపరింటెండెంట్ కరుణాకర్, వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులు పాల్గొన్నారు.

## ఫిర్యాదు మేరకు కేసు నమోదు

**వెల్దండ, ఆగస్టు 7 ప్రభాతవార్త:** గత కొన్ని రోజుల నుండి పందులు చోరీకి గురవుతున్నాయని కల్వకుర్తి మున్సిపాలిటీలోని విద్యానగర్‌కు చెందిన బెల్లంకొండ రాములుకు చెందినవి మండలంలోని పోతేపల్లి గ్రామానికి వెళ్లే దారిలో ఉన్నాయని కొందరు ఇచ్చిన సమాచారం మేరకు షెడ్డులో పందులను చూస్తుండగా మరో వర్గానికి చెందిన వారు వచ్చి దాడి చేయడంతో రాములు తీవ్ర గాయాల పాలై బుధవారం అక్కడికక్కడే మృతి చెందారు. మృతుడి భార్య నాగమణి ఫిర్యాదు మేరకు ఐదుగురిపై కేసు నమోదు చేసినట్లు ఎస్సై కురుమూర్తి తెలిపారు. ఈ సందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ దాడి చేసిన మనపాటి వెంకటమ్మ, పెంటయ్య, శివ, పవన్, అన్వేష్ లపై కేసు నమోదు చేసినట్లు సంఘటన స్థలానికిక్లూస్ టీమ్‌ను రప్పించి వివరాలు సేకరిస్తున్నట్లు సంఘటన స్థలాన్ని మరోసారి సీఐతో పాటు ఎస్ఐ పరిశీలించారు.

# చేనేత వస్త్రాలకు ప్రాధాన్యత ఇవ్వాలి

◆గద్వాల జిల్లా కలెక్టర్ బి.యం సంతోష్




మగ్గం నేస్తున్న ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్‌రెడ్డి, కలెక్టర్ బి.యం సంతోష్

**గద్వాల టౌన్ , ఆగస్టు7, ప్రభాతవార్త:** చేనేతకు ప్రాధాన్యం ఇస్తూ, ప్రతి ఒక్కరూ గద్వాల చీరలే బహుమతిగా ఇచ్చి,మన సాంస్కృతిక వారసత్వం ప్రపంచవ్యాప్తంగా గుర్తింపు పొందేలా కృషి చేయాలని జిల్లా కలెక్టర్ బి.యం సంతోష్ అన్నారు. గురువారం జిల్లా కేంద్రంలోని అనంత ఫంక్షన్‌లో నిర్వహించిన జాతీయ చేనేత దినోత్సవ కార్యక్రమంలో భాగంగా గద్వాల శాసన సభ్యులు బండ్ల కృష్ణమోహన్ రెడ్డితో కలిసి జిల్లా కలెక్టర్ బి.యం. సంతోష్ పాల్గొనిజ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా వై.ఎస్.ఆర్. చౌక్ నుంచి అనంత ఫంక్షన్ హాల్ వరకు కలెక్టర్, ఎమ్మెల్యే, అధికారులు,చేనేత కార్మికులు, కళాకారులతో భారీ ర్యాలీ నిర్వహించారు. కొండ లక్ష్మణ్ బాపూజీకి ఈ సందర్భంగా నివాళులర్పించారు. చేనేత వస్త్రాలు ధరిస్తూ వారసత్వాన్ని కాపాడతామంటూ ప్రతిజ్ఞ చేశారు. అనంతరం విద్యార్థులు ఫ్యాషన్ షోలో చేనేత దుస్తులతో ఆకట్టుకున్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, ప్రజలందరికీ చేనేత పట్ల అవగాహన పెంచాలన్నదే జాతీయ చేనేత దినోత్సవం వెనుక ఉద్దేశమని చెప్పారు.1905 ఆగస్ట్ 7న ప్రారంభమైన స్వదేశీ నినాదానికి గుర్తుగా ఈరోజు,చేనేత గౌరవానికి జాతీయ దినోత్స వంగా జరుపుకుంటున్నామని తెలిపారు.చేనేత వృత్తి కేవలం జీవనోపాధి మాత్రమే కాక, భారతీయ సంస్కృతిలో మూలస్తంభంగా నిలిచిందని, దీనికి మరింత ప్రాధాన్యం ఇవ్వాల్సిన అవసరం ఉందని తెలిపారు.గద్వాల చేనేతకు 200 ఏళ్ల చరిత్ర ఉండి,కాటన్‌సిల్క్ మేళవింపుతో తయారయ్యే గద్వాల చీరలు దేశవ్యాప్తంగా ప్రత్యేక గుర్తింపు పొందాయని తెలిపారు. ప్రస్తుతం జిల్లాలో 2,950 జియోట్యాగ్ మగ్గాలు ఉండగా, మిగిలినవాటిని గుర్తించేందుకు సంఘాలు సహకరించాలనికలెక్టర్ కోరారు. నేతన్నకు చేయూతలో 6,000 మంది ఎంపికయ్యారని, అర్హులైన మరిన్ని పేర్లు పంపిస్తే లబ్ధి కల్పిస్తామని తెలిపారు. చేనేత రుణ మాఫీలో 1,761 మందికి 12కోట్లు మంజూరై,త్వరలో ఆమోదానికి పంపనున్నట్లు తెలిపారు. చేనేత పార్క్ ఏర్పాటుకు ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లి తగిన చర్యలు తీసుకుంటామని తెలిపారు.ఎవరైనా ఇంటికి వచ్చినా, నేను ఏ వేడుకకైనా వెళ్లినా గద్వాల చీరలే బహుమతిగా ఇస్తానని, మన మందరం ఇదే చేస్తే గద్వాల చేనేతకు దేశవ్యాప్తంగా విశిష్ట గుర్తింపు లభిస్తుందని అన్నారు. గద్వాల చీరలను అమెజాన్, ఫ్లిప్‌కార్ట్, మింత్రా వంటి ఆన్‌లైన్ వేదికల ద్వారా ప్రపంచవ్యాప్తంగా విస్తరించేందుకు కృషి చేస్తున్నట్లు తెలిపారు. గద్వాల చీరలు ప్రపంచవ్యాప్తంగా గుర్తింపు పొందాయి.ఎమ్మెల్యే బండ్ల గద్వాల శాసన సభ్యులు బండ్ల కృష్ణమోహన్ రెడ్డి మాట్లాడుతూ,గద్వాల చీరలు ప్రపంచవ్యాప్తంగా ప్రత్యేక గుర్తింపు పొందయానీ అన్నారు. ఇవి భౌగోళిక గుర్తింపు పొందడంగద్వాల ప్రజల ఆత్మగౌరవానికి నిదర్శనమని తెలిపారు. గద్వాల చీరలు కాటన్ సీడ్‌కు జిల్లా బ్రాండ్‌గా నిలుస్తుందని తెలిపారు. గద్వాల చేనేత కార్మికులు అందరికీ గుర్తింపు వచ్చే విధంగా అధికారులు జియో ట్యాగింగ్ కొరకు అధికారులు కృషి చేయాలన్నారు. జియో ట్యాగింగ్ లభించిన వారికి ప్రభుత్వ సంక్షేమ ఫలాలు అందుతాయని తెలిపారు. చేనేత కార్మికుల అభివృద్ధికి కృషి చేస్తానని,కేంద్రరాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేస్తున్న పథకాల న్నింటినీ నేతలకు అందేలా, చేనేత పార్క్ ఏర్పాటుకు తనవంతు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. గద్వాల చేనేతకు ఉన్న ఖ్యాతి దేశవ్యాప్తంగా మరింత వెలుగొందాలంటే, అధికారులు చురుకైన భాగస్వామ్యం అవసరమని, చేనేత కార్మికుల శ్రమకు నిజమైన గౌరవం లభించేందుకు కృషి చేయాలని అన్నారు. ఈ సందర్భంగా ఆకర్షణీయ చేనేత వస్త్రాలను ధరించి విద్యార్థులు ఫ్యాషన్ షో నిర్వహించారు. ఫ్యాషన్ షోలో గెలుపొందిన వారికి నేతన్నలకు శాసనసభ్యులు మెమొంటోలు, ప్రశంస పత్రాలతో ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో చేనేత మరియు జౌళి సహాయ సంచాలకులు గోవిందయ్య, చేనేత సహకార సంఘం అధ్యక్షులు, స్థానిక ప్రజాప్రతినిధులు, చేనేత కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రతి ఇంటిపై త్రివర్ణ పతాకం ఎగురవేయాలి

బిజెపి జిల్లా అధ్యక్షులు డి.నారాయణ

**వనపర్తి, ఆగస్టు 7 ప్రభాతవార్త:** బిజెపి రాష్ట్ర అధ్యక్షులుఎన్ రామచంద్ర రావు మార్గ నిర్దేశం మేరకు ఈరోజుజిల్లా కేంద్రంలోని లక్ష్మీకృష్ణ గార్డెన్స్‌లో విభజన గాయాల స్మృతి దినం హర్ ఘర్ తిరంగా తిరంగా యాత్రలపై తిరంగా యాత్ర కార్యక్రమ జిల్లా కన్వీనర్ పెద్దిరాజు అధ్యక్షతన జిల్లాస్థాయి కార్యశాల నిర్వహించడం జరిగింది. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన బిజెపి జిల్లా అధ్యక్షులు డి.నారాయణ మాట్లాడుతూ హర్ ఘర్ తిరంగా అభియాన్ లో ప్రజలు ఉత్సాహంగా పాల్గొంటున్నారని పేద ధనిక చిన్న పెద్ద అన్న తేడా లేకుండా ప్రతి ఒక్కరూ తమ ఇంటిపై త్రివర్ణ పతాకాన్ని ఎగురవేస్తున్నారని ఇల్లు కాలనీలో సొసైటీలో ఒక ఇంటిపై త్రివర్ణపతాకం ఎగిరితే దాన్ని అనుసరించి అన్ని ఇళ్లపై త్రివర్ణ పతాకాలు ఎగరడం కనిపిస్తుందని ఘర్ ఘర్ తిరంగా అనేది మన త్రివర్ణపతాక వైభవాన్ని ఇనుమడింపజేసే ఒక ప్రత్యేక పండుగగా మారిందని ఈ ఆనందోత్సాహాల్లో త్రివర్ణ పతాకం మనల్ని ఐక్యంగా కలిపి ఉంచుతుందని తాజాగా జరిగిన మన్‌కీ బాత్‌లో నరేంద్ర మోడీ ప్రశంసించారని, ప్రధానమంత్రి నరేంద్ర మోడీ దృఢమైన సంకల్పం నిర్ణయాత్మక నాయకత్వానికి సాయుధ దళాల ధైర్యసహసాలు దేశ ప్రజల ఉమ్మడి ఆకాంక్షల తోడవడంతో ఆపరేషన్ సింధూర్ గొప్ప విజయం సాధించిందని, ప్రధాని మోదీ పార్లమెంటులో ఇది భారతదేశం విజయోత్సవానికి ఆత్మగౌరవానికి సంబంధించిన సెషన్ ఉగ్రవాదుల ప్రధాన కార్యాలయాన్ని నేలమట్టం చేసినందుకు మన సింధూర్ శబదం నెరవేరినందుకు జరిపే విజయోత్సవ వేడుకలు భారత సాయుధ దళాల శౌర్య పరాక్రమాలకు సంబంధించినవి అని పేర్కొనడం జరిగిందని ప్రధానమంత్రి కేంద్ర మంత్రుల విస్తృతంగా ప్రచారం చేయాలన్నారు. జిల్లా స్థాయి కార్యశాలలో జిల్లా అధ్యక్షులు డి.నారాయణ, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు సబిరెడ్డి వెంకట్ రెడ్డి, కేతూరి బుద్దన్న, అభియాన్ కన్వీనర్ పెద్దిరాజు, మోర్చాల రాష్ట్ర నాయకులు జ్యోతి, రమణ, పి,అలివేలమ్మ, సహ కన్వీనర్లు కదిరే మధు,బాసెట్టిశీను, అశ్విని, రాధా, జిల్లా ఉపాధ్యక్షులు బి.కుమార స్వామి, సుమిత్రమ్మ, విష్ణువర్ధన్ రెడ్డి, అధికార ప్రతినిధులు తిరుమలేష్, మని వర్ధన్ సాగర్,గోర్ల బాబురావు, కార్యదర్శి బోయిళ్ళ రామ్మోహన్, అసెంబ్లీ కన్వీనర్ శ్రీనివాస్ గౌడ్, మోర్చాల జిల్లా అధ్యక్షులు రాఘవేందర్ గౌడ్, ఎండి ఖలీల్ గంధం ప్రవీణ్, వెంకట్రాంరెడ్డి, కల్పన, మండల అధ్యక్షులు రాజశేఖర్ గౌడ్, సంద వెంకటేష్, ముప్పూరి చెన్నయ్య, బుచ్చిబాబు గౌడ్, తిరుపతి రెడ్డి, బాలు నాయక్, విష్ణువర్ధన్, క్రాంతి నాయుడు, నాగరాజు యాదవ్, సోషల్ మీడియా ఆనంద్, కార్యాలయ కార్యదర్శి అంజి యాదవ్ తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న బిజెపి అధ్యక్షులు డి. నారాయణ